

స్టీల్‌ప్లాంటుకు పటిష్ఠ భద్రత

ఉక్కుటౌన్‌షిప్, మే 7 (ఆంధ్రజ్యోతి): దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా స్టీల్‌ప్లాంటుకు భద్రతను కట్టుదిట్టం చేశారు. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో ప్లాంటు ప్రధాన గేటు, విస్తరణ గేటు, బీసీ గేటు, ప్లాంట్ లోపల కీలక విభాగాల వద్ద అదనపు సిబ్బందిని నియమించారు. ప్లాంటులోకి ప్రవేశించే ప్రతి ఒక్కరినీ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సీఐఎస్ఎఫ్ అధికారులకు గానీ, స్థానిక స్టీల్‌ప్లాంటు పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

యుద్ధ వాతావరణం

సైరన్లు... సహాయక చర్యలు

ఎటుచూసినా ఉద్రిక్త పరిస్థితులు...

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల మాక్ డ్రిల్
- నగరంలో ఐదుచోట్ల నిర్వహణ
- శత్రుదేశం దాడులు చేస్తే ఏ విధంగా స్పందించాలి, ఎలా తమను తాము రక్షించుకోవాలో పౌరులకు అవగాహన కల్పించిన బృందాలు
- స్వయంగా పర్యవేక్షించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్



అత్యాధునిక కెమెరాతో ప్రమాదంలో చిక్కుకున్న వారి గుర్తింపు... (క్వీన్‌మేరీ పాఠశాలలో ఏపీ ఎస్‌డీఆర్ఎఫ్ మాక్‌డ్రిల్)



ఉగ్రదాడి హెచ్చరికలతో క్వీన్‌మేరీ పాఠశాలలో బెంచీలమాటున దాగిన సిబ్బంది



ప్రమాదంలో చిక్కుకున్న వారిని రోప్ ద్వారా కిందకు తీసుకువస్తున్న సిబ్బంది


(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సమయం సరిగ్గా సాయంత్రం నాలుగు గంటలు. 'కుయ్...య్...య్...' మంటూ సైరన్ మోగింది. ఆ వెంటనే బాంబులు పేలిన శబ్దం. ఆకాశాన్ని అలుముకుంటూ దట్టమైన పొగలు. మరుక్షణమే టక..టక మంటూ బూట్ల శబ్దాలు. రక్షక దళాలు రంగంలోకి దిగిపోయాయి. అంబులెన్స్‌లు వచ్చేశాయి. అగ్నిమాపక సిబ్బంది నిచ్చెన వేసుకొని భవనాలపైకి ఎక్కిపోతున్నారు. గాయపడిన వారిని స్ట్రెచర్‌పై కిందికి తీసుకువస్తున్నారు. అంతా యుద్ధ వాతావరణాన్ని తలపించింది. ఇది వన్‌టౌన్‌లోని క్వీన్ మేరీ పాఠశాల వద్ద బుధవారం సాయంత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించిన మాక్ డ్రిల్ దృశ్యం.

పొరుగు దేశమైన పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చే సూచనలు ఉండడంతో ఒకవేళ ఆ దేశం ఏమైనా దాడులు చేస్తే ప్రజలు ఏ విధంగా స్పందించాలి?, ఎంత అప్రమత్తంగా ఉండాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు 'మాక్ డ్రిల్స్' నిర్వహించాలని కేంద్రం ఆదేశించింది. రక్షణపరంగా విశాఖపట్నం అత్యంత కీలకం కావడంతో ఇక్కడ బుధవారం ఐదు ప్రాంతాల్లో వేర్వేరుగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో ఎన్‌సీసీ కమాండర్ తాపస్ మండల్ సారథ్యంలో కేడెట్లతో రక్షణ, సహాయక చర్యలపై డ్రిల్ నిర్వహించారు. గుండె ఆగిపోతే సీపీఆర్ ఎలా చేయాలి?, స్ట్రెచర్‌పైకి ఎలా చేర్చాలి?...వంటి అంశాలపై అవగాహన కల్పించారు. దీనికి ఏయూ వీసీ రాజశేఖర్ హాజరయ్యారు.

వన్‌టౌన్‌లో రెండు ప్రాంతాల్లో

వన్‌టౌన్‌లోని రాణీ బొమ్మ, క్వీన్ మేరీ పాఠశాలల్లో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక దళాలు, సిటీ పోలీసులు కలిసి మాక్ డ్రిల్ నిర్వహించాయి. ఇక్కడ ఒక ప్రైవేటు సంస్థ భవనంపై బాంబుల దాడి చేసి, ఆ పొగల మధ్య నుంచి పైకి వెళ్లి అక్కడి వారిని సురక్షితంగా కిందికి తీసుకు వచ్చి, చికిత్స అందించే ప్రక్రియను ప్రదర్శించారు. రసాయన పొగబారిన పడకుండా రక్షక సిబ్బంది ముఖానికి మాస్కులు ధరించారు. అలాగే కొందరిని మెట్ల పైనుంచి, మరికొందరిని నిచ్చెన పైనుంచి కిందికి ... మిగతా 6వ పేజీలో



ఆక్సిజన్ టవర్స్‌లో బ్లాక్ అవుట్ కార్యక్రమం

శత్రుమూకలు రాత్రి చీకటి పడ్డాక దాడులు చేసే అవకాశం ఉండడం వల్ల వారికి ఆచూకీ తెలియకుండా ఉండేందుకు ఎవరూ విద్యుద్దీపాలు వెలిగించకుండా చీకట్లోనే ఉండేలా 'బ్లాక్ అవుట్' కార్యక్రమాన్ని సీతమ్మధారలోని 36 అంతస్థుల భవనం ఆక్సిజన్ టవర్స్‌లో నిర్వహించారు. రాత్రి ఏడు గంటల తరువాత సుమారు 15 నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఆ సమయంలో చాలా మందికి కిందికి వచ్చేశారు. అక్కడ ఏమి జరుగుతున్నదో పరిశీలించడానికి, కవర్ చేయడానికి విలేకరులు వెళితే...టవర్స్ నిర్వాహకులు మీడియాను బ్యాన్ చేశామని, ఎవరూ రావద్దని గేట్లు మూసేశారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది లోపల ఉండి కార్యక్రమం పర్యవేక్షించారు. మొత్తానికి ఏదైనా ఉపద్రవం వస్తే ప్రజలు ఎలా స్పందించాలనే అంశంపై అవగాహన కల్పించారు.

కొత్తగా బియ్యం కార్డులు

- మార్పులు, చేర్పులకు కూడా అవకాశం
- సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ
- తొలిరోజు సర్వర్ మొరాయింపు



కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సచివాలయానికి వచ్చిన మహిళలు

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): బియ్యం (రేషన్) కార్డు కోసం ఎదురు చూస్తున్న వారికి తీపికబురు. కొత్త కార్డుల మంజూరుతో పాటు ఉన్న కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూటమి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఇప్పటివరకూ కార్డులేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే కార్డులో సభ్యుల చేరిక, కార్డు విభజన, కార్డు నుంచి కుటుంబ సభ్యుల పేర్లు తొలగింపు, చిరునామా మార్పు, ఆధార్ నంబరుతో అనుసంధానంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. కార్డులో మార్పులు, చేర్పులకు సంబంధించి బుధవారం నుంచే ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది.

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 607 గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరించాలని డీఎల్‌డీవో చంద్రకళ అన్ని సచివాలయాల ఉద్యోగులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆమె సచివాలయాల ఉద్యోగులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే తొలిరోజు ఉదయం చాలాసేపు సర్వర్ మొరాయించింది. దాంతో చాలా మంది వెనుతిరిగారు. గురు, శుక్రవారాలకు సర్వర్‌లో సమస్యలు తొలగిపోయే అవకాశం ఉందని సచివాలయాల ... మిగతా 6వ పేజీలో

మహిళా ఖాకీ దందా

మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించే బాధితులకు న్యాయం చేయడం కంటే అక్రమార్జనకే ప్రాధాన్యం

- కుటుంబ సభ్యుల ద్వారా వసూళ్లు
- సీపీకి నేరుగా ఫిర్యాదు చేసిన బాధితురాలు
- విచారణకు ఆదేశాలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో ఒక అధికారిణి తీరు వివాదాస్పదంగా మారింది. బాధితులకు న్యాయం చేయడం కంటే కాసులు వేటపైనే దృష్టిపెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తన కుటుంబంలోని ఇద్దరిని మధ్యవర్తులుగా పెట్టుకుని బాధితులు/నిందితుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని సిబ్బందే పేర్కొంటున్నారు. సదరు అధికారిణిపై ఒక బాధితురాలు నేరుగా సీపీ శంఖబ్రతబాగ్చికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించినట్టు ప్రచారం జరుగుతోంది.

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలకు సంబంధించిన కేసులను దర్యాప్తు చేసేందుకు ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేశారు. నగరంలో ఏ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసినాసరే అలాంటి కేసులను దర్యాప్తు నిమిత్తం మహిళా పోలీస్ స్టేషన్‌కు బదలాయిస్తుంటారు. అక్కడున్న అధికారులు భార్యాభర్తలకు సంబంధించిన వివాదాలైతే వారితో మాట్లాడి స్వయంగా కౌన్సెలింగ్ చేయడం, సోషల్ వర్కర్ల ద్వారా కౌన్సెలింగ్ చేయించడం, కుటుంబ సభ్యులు, పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలని సమయం ఇవ్వడం చేస్తుంటారు. భార్యాభర్తల గొడవలు అయితే సాధ్యమైనంతవరకు కేసు లేకుండానే రాజీ చేసుకునేలా తమవంతు కృషి చేస్తుంటారు. ఒకవేళ కేసు నమోదైనట్టయితే ఆయా కేసులను లోక్ అదాలత్‌లో రాజీ చేసుకునేలా సూచిస్తారు. ఒకవేళ భార్యాభర్తలు ఇద్దరూ ఇక తాము కలిసి జీవించలేమని స్పష్టంచేస్తే మాత్రం కేసు కట్టి దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ వేస్తారు. అయితే స్టేషన్‌లో పనిచేస్తున్న ఒక అధికారిణి మాత్రం ఫిర్యాదులు/కేసుల్లో బాధితులు ఎవరనేది గుర్తించి వారికి న్యాయం చేయడంపై దృష్టిపెట్టకుండా ఆ కేసులో ఏ వర్గం నుంచి డబ్బులు వచ్చే అవకాశం ఉందో గుర్తించి వారి తరఫున వకల్తా పుచ్చుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. తనను ప్రసన్నం చేసుకుంటే కుటుంబం ఛిన్నాభిన్నమైపోతుందనే స్పృహ కూడా లేకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తుంటారని స్టేషన్ సిబ్బందే పేర్కొంటుండడం విశేషం.

సదరు మహిళా అధికారి తెలివిగా తన కుటుంబ సభ్యులనే మధ్యవర్తులుగా పెట్టుకుని స్టేషన్ బయట వారిని కలిసి డబ్బులు అందజేయాలని సూచిస్తుంటారంటున్నారు. తాజాగా ఒక మహిళ తన భర్తపై ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, 498 (ఏ) సెక్షన్ కింద కేసు నమోదుచేసి దర్యాప్తు కోసం మహిళా పోలీస్ స్టేషన్‌కు బదలాయించారు. ఆ కేసు దర్యాప్తు బాధ్యతలు తీసుకున్న సదరు అధికారిణి ఆ కేసులో భర్త నుంచి డబ్బులు తీసుకుని, విడాకులు తీసుకోవాలని భార్యపై ఒత్తిడి చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. తన భర్త తనతో కాపురం చేసేలా చర్యలు తీసుకోవాలని తాను పోలీసులకు ఫిర్యాదు చేస్తే విడాకులు ఇవ్వాలని చెబుతారేమిటని బాధితురాలు సదరు పోలీస్ అధికారిని ప్రశ్నించారు. దీంతో 'అతను విడాకులు ఇచ్చేస్తానంటే నేనేం చేయాలని' సదరు అధికారిని ఎదురు ప్రశ్నించారు. ఆ తరువాత బాధితురాలికి ఒక ప్రైవేటు వ్యక్తి ఫోన్ చేసి మహిళా అధికారిణి ... మిగతా 6వ పేజీలో

సొసైటీ ఉద్యోగులకు పీఆర్‌సీనా!?

- ఆర్‌ఈసీఎస్ ఉద్యోగ సంఘాల నాయకులు కోరారని ముందూవెనుకా ఆలోచించకుండా ఈపీడీసీఎల్ నిర్ణయం
- మలిదశలో కాంట్రాక్టు వర్కర్లకు కూడా అమలు చేసేందుకు ఒప్పందం?
- బకాయిలు రూ.25 కోట్లు ఇచ్చేస్తామంటూ ఆఫర్
- వరుస తప్పులు చేస్తున్న అధికారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సహకార ఉద్యోగులకు పీఆర్‌సీ వర్తింపజేయాలంటే ప్రభుత్వం నుంచి అనుమతులు ఉండాలి. కానీ విశాఖపట్నంలోని ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం అవేమీ పట్టించుకోలేదు. అనకాపల్లి ఆర్‌ఈసీఎస్ ఉద్యోగ సంఘాల నాయకులు పీఆర్‌సీ ప్రకారం జీతాలు కావాలని లేఖలు రాసిన వెంటనే ముందువెనుకా ఆలోచించకుండా నిర్ణయం తీసేసుకుంది. ఆయా జిల్లాల అధికారులకు లేఖలు పంపింది. దాంతో మే నెలలోనే వారికి కొత్త జీతాలు జమ అయ్యాయి.



అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (ఆర్‌ఈసీఎస్)లో కొన్నేళ్లుగా అడ్డగోలు వ్యవహారాలు జరుగుతున్నాయి. అక్కడ ముందు క్యాజువల్ వర్కర్‌గా చేర్చుకొని ఆ తరువాత వారికి ఏదో ఒక డిజిగ్నేషన్ ఇచ్చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చేసుకుంటున్నారు. అది సొసైటీ కావడంతో పాలకవర్గం ఏది చేస్తే అది చెల్లింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొత్తలో ఎటువంటి రిక్రూట్‌మెంట్ ప్రకటన లేకుండానే బీటెక్ చదివిన 15 మందిని ఉద్యోగులుగా తీసుకున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.25 లక్షలు తీసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారం నుంచి దిగిపోయే ముందు వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తున్నట్టు తీర్మానం చేసి శాశ్వత ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచారు. తాజాగా వారికి 25 ఏళ్ల నుంచి పనిచేస్తున్న వారితో సహా కొత్త పీఆర్‌సీ-2022 వర్తింపజేశారు. అలాగే వైసీపీ నాయకుడు ఒకరు...25 మంది వద్ద రూ.6 లక్షలు చొప్పున తీసుకొని లైన్‌మెన్‌కు అసిస్టెంట్లుగా నియమించారు. వారికి నెలకు రూ.20 వేలు జీతం ఇస్తున్నారు. దీనిపై అప్పుడే పెద్ద దుమారం రేగింది. ఈ విధంగా ఆర్‌ఈసీఎస్‌లో కాంట్రాక్టు పేమెంట్ వర్కర్లు (సీపీడబ్ల్యు) 492 మంది ఉన్నారు. అవసరాలకు మించి ఉద్యోగులు ఉన్నా ఈపీడీసీఎల్ పట్టించుకోవడం లేదు.

శాశ్వత ఉద్యోగులు 120 మందికి ఇప్పుడు పీఆర్‌సీ-2022 ఇచ్చామని, మలి దశలో మిగిలిన సీపీడబ్ల్యు ఉద్యోగులు 492 మందిని శాశ్వత ఉద్యోగులుగా మార్చి, పీఆర్‌సీ అమలు చేస్తామని ప్రస్తుత నాయకులు ఆశ పెట్టారు. దానికి ప్రాసెసింగ్ కూడా జరిగిపోతోంది. ఇప్పుడు ఉద్యోగుల సంఘం రాసిన లేఖను చూపించి కొత్త పీఆర్‌సీ ఎలా ఇచ్చేశారో...వారితో కూడా అలాగే ఒక లేఖ రాయించి, దాని ప్రకారం పర్మనెంట్ చేయిస్తామని చెబుతున్నారు. ఈ విధంగా చేస్తే ఆయా ఉద్యోగులకు రూ.25 కోట్ల వరకూ బకాయిలు వస్తాయి. సాయం చేసినందుకు ఆ మొత్తం మీకే ఇచ్చేస్తామని, శాశ్వత ఉద్యోగులుగా ఉంటే చాలని ఒప్పందం చేసుకున్నట్టు తెలిసింది. ఈ డబ్బుల కోసం ఆశపడి ఈపీడీసీఎల్ అధికారులు దిద్దుకోలేని తప్పులు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆర్‌ఈసీఎస్‌లో ఎప్పటి నుంచో పాతుకుపోయిన ప్రాజెక్టు ఇంజనీర్, ఈపీడీసీఎల్ అధికారి ... మిగతా 6వ పేజీలో

జూన్ నుంచి విశాఖ-భువనేశ్వర్ విమానం

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నుంచి ఒడిశా రాజధాని భువనేశ్వర్‌కు జూన్ నెల నుంచి విమాన సర్వీస్ ప్రారంభం కానుందని ఏపీ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం తెలిపారు. గతంలో విశాఖపట్నం ఎంపీగా చేసిన కంభంపాటి హరిబాబు ప్రస్తుతం ఒడిశా గవర్నర్‌గా ఉన్నారు. ఆయన్ను గత నెలలో అసోసియేషన్ ప్రతినిధులు కుమార్‌రాజా, నరేశ్‌కుమార్, డీఎస్ వర్మలు కలిసి రద్దయిన విమాన సర్వీస్‌ను ప్రారంభింపజేయాలని కోరారు. దీనిపై గవర్నర్ హరిబాబు లేఖ రాయగా ఇండిగో సంస్థ స్పందించి జూన్ నుంచి విమానాలు నడపడానికి ముందుకువచ్చిందని వివరించారు. ఈ మేరకు ఆ సంస్థ గవర్నర్ కార్యాలయానికి సమాచారం ఇచ్చిందన్నారు.

ఏపీ ఐసెట్‌కు 90.83 శాతం హాజరు

వెంకోజీపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు బుధవారం నిర్వహించిన ఏపీ ఐసెట్-2025 ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు 37,572 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా 34,131 మంది (90.83 శాతం) హాజరయ్యారు. రాష్ట్రంతో పాటు, హైదరాబాద్‌తో కలుపుకొని మొత్తం 94 కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా జరిగిందని సెట్ కన్వీనర్ ఆచార్య ఎం.శశి తెలిపారు.

డైట్ లెక్చరర్లుగా ఉపాధ్యాయులు

- భీమిలి సెంటర్‌కు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో 13 మంది ఎంపిక -6లో

నకిలీ ఏసీబీ అధికారి అరెస్టు

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదులు ఉన్నాయని డబ్బులు డిమాండ్



బలగా సుధాకర్

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): ఏసీబీ అధికారినంటూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని విశాఖ పీఎం పాలెం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెందిన బలగా సుధాకర్ చాలాకాలం కిందట విశాఖ వచ్చి ఆదర్శ నగర్ పాత డెయిరీఫారం వద్ద నివాసం ఉంటున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. మంగళవారం మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ చక్రపాణిని కలిశాడు. తాను ఏసీబీ ఇన్‌స్పెక్టర్‌నని పరిచయం చేసుకున్నాడు. కార్యాలయంలో అవినీతిపై తమకు చాలా ఫిర్యాదులు అందాయని, వాటిపై కేసు నమోదుచేయాల్సి ఉంటుందని బెదిరించాడు. కేసు నమోదుచేయకుండా విడిచిపెట్టాలంటే తనకు రూ.ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో అనుమానం వచ్చిన చక్రపాణి బుధవారం వస్తే డబ్బులు ఇస్తానని చెప్పి పంపించారు. అనంతరం ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వగా, అలాంటివారు డిపార్టుమెంట్‌లో ఎవరూ లేరని చెప్పి, బుధవారం మధ్యాహ్నం కార్యాలయం వద్ద మాటువేశారు. సుధాకర్ కారులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రాగా, అప్పటికే అక్కడ మాటువేసి ఉన్న ఏసీబీ, పీఎం పాలెం పోలీసులు సంయుక్తంగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. సుధాకర్ తాను ఏసీబీ అధికారిగా చెప్పుకోవడంతోపాటు గతంలో దోపిడీ కేసులో అరెస్టయి ప్రస్తుతం వేరొక జిల్లాలో పనిచేస్తున్న ఒక మహిళా పోలీస్ అధికారిని జాయింట్ డైరెక్టర్‌గా పేర్కొంటూ ఫోన్‌లో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌తో మాట్లాడించినట్టు తేలింది. సుధాకర్‌ను పీఎంపాలెం పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరింత ... మిగతా 6వ పేజీలో

ఆమె ఎవరు?

- ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌నంటూ జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌తో ఫోన్‌లో మాట్లాడిన మహిళ గురించి పోలీసుల ఆరా

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌నంటూ ఫోన్‌లో మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌తో మాట్లాడిన మహిళ ఎవరనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. నకిలీ ఏసీబీ అధికారి సుధాకర్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ చక్రపాణి వద్దకు వెళ్లి 'మీ కార్యాలయంపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి కాబట్టి నాకు బాగా పరిచయస్తురాలైన ఏసీబీ జాయింట్ డైరెక్టర్ మేడమ్‌తో మాట్లాడి సెటిల్ చేస్తానని' చెప్పారు. సబ్‌రిజిస్ట్రార్ ఎదురుగానే ఆమెకు సుధాకర్ ఫోన్ చేసి స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. ఆమె...సుధాకర్ చెప్పినట్టు చేయండి, మిగిలింది నేను చూసుకుంటానని' అంటూ తనకు భరోసా ఇచ్చినట్టు పోలీసులకు చక్రపాణి తెలిపారు. దీంతో పోలీసులు సుధాకర్ ఫోన్ స్వాధీనం చేసుకుని ఆ నంబర్‌ను పరిశీలించగా గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న ఒక మహిళా ఏఆర్ పోలీస్ అధికారిణిగా తేలింది. ఈ కేసులో ఆమె పాత్ర ఏమిటనే దానిపై ఆరా తీస్తున్నట్టు తెలిసింది. సదరు ... మిగతా 6వ పేజీలో



రెండో విడత చందనం అరగదీతకు శ్రీకారం

సింహాచలం, మే 7 (ఆంధ్రజ్యోతి) : రెండో విడత సిరి చందనం అరగదీతకు బుధవారం శ్రీకారం చుట్టారు. వైశాఖ పూర్ణిమనాడు అనగా ఈనెల 12న స్వామివారికి రెండో విడత చందనం సమర్పించనున్నారు. ఈమేరకు వేకువజామున సుప్రభాత సేవ, ప్రభాతారాధనలు తరువాత ఆలయ ప్రధానార్చకులు పద్మనిధి నుంచి గంధం ముక్కలను బయటకు తీసి అంతరాలయంలో మూలవిరాట్ వద్ద ఉంచి పూజలు చేశారు. అనంతరం నాల్గవ తరగతి సిబ్బంది బేడామండపంలో ముందుగా సిద్ధం చేసిన ప్రత్యేక శిలలపై చందనం అరగదీతను ప్రారంభించారు. తొలి రోజున 42 కిలోల చందనపు ముద్దను తీశారు. అరగదీసిన చందనపు ముద్దను స్థానాచార్యులు రాజగోపాల్ తూనిక వేసి ఏఈఓ సారధ్యంలో బాండాగారంలో భద్రపరిచారు.

మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం

భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేనాటికి పూర్తి చేయాలని గంటా ఆదేశం



భీమునిపట్నంలోని దొరతోట, నేరేళ్లవలస రోడ్ల మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రణవ్ గోపాల్

భీమునిపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని మాస్టర్ ప్లాన్ రహదారులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ బుధవారం పరిశీలించారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణానికి అనుగుణంగా ఏ రోడ్డులో ఎక్కడ, ఎంత వెడల్పులో విస్తరించాలి, ఎక్కడెక్కడ ఎలైన్మెంట్లు మార్పు చేయాలన్నది చూశారు. తొలుత వారు భీమిలి బీచ్ రోడ్‌లో నేరేళ్లవలస,దొరతోట, పాత అడవివరం, సత్తరువు జంక్షన్, ఆనందపురం, పెద్దిపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ ఆయా జంక్షన్‌లలో ట్రాఫిక్ రద్దీకి తగ్గట్టుగా మెరుగైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్ల వెడల్పు, ఎలైన్మెంట్ డిజైన్ చేయాలని సూచించారు.భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేనాటికి ఈ పనులు పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ జాయింట్ కమిషనర్ కె. రమేశ్ ఎస్టేట్ ఆఫీసర్ దయానిధి, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా, తదితరులు పాల్గొన్నారు.

సింహాచలంలో...

సింహాచలం : వీఎంఆర్‌డీఏ రూపొందించిన మాస్టర్ ప్లాన్ రోడ్లను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తొలుత అడివివరం నుంచి ఆనందపురం మండలం సత్తరువు కూడలి వరకు ఉన్న రోడ్డు మ్యాప్‌ను కార్పొరేటర్ పివి నరసింహంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ మార్గంలో కూడా కొంత సింహాచలం దేవస్థానానికి చెందిన భూములు ఉన్నాయని, వారికి కూడా సింహాచలం కారిడార్ లోని బాధితులకు ఇచ్చినట్టే రూ. 35 వేలు చొప్పున నష్టపరిహారంతో పాటు టీడీఆర్‌లు అందజేయాలని కోరారు. కాగా తొలి పావంచా నుంచి పాత అడివివరం మధ్య చేపట్టిన బీఆర్‌టీఎస్ నిర్మాణంలో నిర్వాశితులైన తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును నిర్వాసితులు కోరారు. పాత అడివివరం కూడలి వద్ద గంటాను పలువురు కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు సమస్యలను విన్నవించడంతో పాటు టీడీఆర్ సేల్ ఆప్షన్ కల్పించాలని కోరారు.

అనంతునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు



ఆలయం చుట్టూ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

పద్మనాభం, మే 6 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని అనంత పద్మనాభుని ఆలయ మహా సంప్రోక్షణ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా స్వామివారికి బుధవారం పంచామృతాభిషేకాలు కన్నుల పండువగా చేశారు. దేవస్థానం, ఉత్సవ కమిటీ సంయుక్త నిర్వహణలో ప్రధాన అర్చకుడు సీతారామాంజనేయస్వామి ఆధ్వర్యంలో పండితుల వేదమంత్రోచ్ఛారణల మధ్య ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అగ్ని ధ్యానం, ఉక్త హోమం, పంచగవ్యాధివాసం, క్షీరాధివాసం, అదివాస హోమం, పారమాత్మిక హోమం, అష్టాక్షరీ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం వల్ల 18 నెలలుగా అర్చనలకు దూరంగా ఉన్న అనంతుడి మూలవిరాట్టుతో పాటు ఉత్సవ విగ్రహాలకు వేద పండితుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నానాజీబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు నగేశ్‌కుమార్, ఎర్నాయుడు, పద్దు పాల్గొన్నారు.

ఉత్సవాలకు రూ.73,016 విరాళం

శిఖర ప్రతిష్ఠ మహోత్సవానికి పద్మనాభం గ్రామం తరఫున రూ.73,016 విరాళాన్ని అందజేశారు. ఈమేరకు ఆలయ ఈఓ నానాజీబాబు, అర్చకులు సీతారామాంజనేయస్వామి, పవన్‌కు గ్రామస్థులు ఈ మొత్తాన్ని అందజేశారు. విరాళాన్ని ఉత్సవంలో భాగంగా వేదపండితుల సంభావనకు వినియోగించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్నాయుడు, టి. పద్దు, ఏ. రమణ, బి. రాము, ఏ. త్రినాథరావు, కె. శ్రీను ఏ. చిన రమణ, టి. అప్పలనాయుడు, బి. శ్రీను, పి. సురేంద్ర పాల్గొన్నారు.

ఆలయ ధర్మకర్తకు ఆహ్వానం

శిఖర ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరుకావాలని ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక గజపతిరాజును దేవస్థానం ఈఓ నానాజీబాబు బుధవారం ఆహ్వానించారు. ఈమేరకు విజయనగరంలో ఆయన కుమార్తె, ఎమ్మెల్యే పూసపాటి అతిధి విజయలక్ష్మి గజపతిరాజుకు ఆహ్వాన పత్రికను ఈఓ అందజేశారు.



కాన్వాస్ పెయింటింగ్‌ను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కాన్వాస్ పెయింటింగ్ బహూకరణ

భీమునిపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆయన జీవిత విశేషాలతో కూడిన కాన్వాస్ పెయింటింగ్‌ను కొందరు యువకులు మంగళవారం రాత్రి వెలగపూడిలోని సచివాలయంలో బహూకరించారు. ఈ బృందానికి కన్వీనరుగా భీమిలి జీవీఎంసీ హైస్కూల్ రిటైర్డ్ హెచ్ఎం చెట్టి సింహాచలం తనయుడు అశోక్ చక్రవర్తి వ్యవహరించారు. ఆయన తన స్నేహితులతో కలిసి సీఎం కార్యాలయాన్ని, రాష్ట్ర సచివాలయాన్ని సందర్శించి, కొన్ని విషయాలను పరిశీలించిన అనంతరం కాన్వాస్ పెయింటింగ్ వేశారు. ఎనిమిది అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పు ఉన్న ఈ పెయింటింగ్‌లో చంద్రబాబు రాజకీయ జీవితంలో ఎనిమిది ముఖ్య ఘట్టాలను వివరించారు. ముఖ్యంగా యుక్త వయస్సులో సీఎంగా ఉన్న చంద్రబాబు, ప్రస్తుత ఫొటోను చూపిస్తూ రాష్ట్రాభివృద్ధికి తనతో తానే పోటీ పడుతున్నట్టు ఉన్న చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

పద్మనాభం రూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కౌలు రైతులకు 2025-26 సంవత్సరానికి సంబంధించి రుణ అర్హత కార్డులు మంజూరు చేయనున్నట్టు తహసీల్దార్ కె. ఆనందరావు తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 16 రైతు సేవా కేంద్రాల పరిధిలో 3,335 మంది కౌలు రైతులకు ఈ కార్డులు అందిస్తామని చెప్పారు. ఈమేరకు వీఆర్‌ఓలు, గ్రామ వ్యవసాయ సహాయకులు వివరాలు సేకరించాలని సూచించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

విశాలాక్షినగర్, మే 7 (ఆంధ్రజ్యోతి) : నగరాభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. బుధవారం ఆయన 9వ వార్డు పరిధిలోని కైలాసగిరి కాలనీలో రూ. 68 లక్షలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్లలో నగరంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులు జోరందుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జోన్-2 కమిషనర్ కనక మహాలక్ష్మీ, వర్క్స్ డీఈ వెంకట్రావు, వార్డు టీడీపీ అధ్యక్షుడు అక్కరబోయిన రాంబాబు, వార్డు ఇన్‌చార్జి బుడుమూరి గోవింద్, వేజెళ్ల సుబ్బరాజు, శ్రీనివాసరెడ్డి, వెంకన్న, ఉమ్మడి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

వాంబేకాలనీలో జోన్-2 జడ్సీ పర్యటన

మధురవాడ, మే 7 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు జోన్-2 కమిషనర్ కనక మహాలక్ష్మిని కోరారు. బుధవారం జడ్సీతో పాటు వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, తదితరులు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులకు వివరించారు.

మత్స్యకారులతో బీహార్ అధికారుల భేటీ

భీమునిపట్నం (రూరల్), మే 7 (ఆంధ్రజ్యోతి) : తాటితూరు గ్రామానికి చెందిన సంప్రదాయ మత్స్యకారులతో బీహారు రాష్ట్రానికి చెందిన మత్స్యశాఖాధికారులు బుధవారం సమావేశమయ్యారు. చెరువుల్లో చేపల సాగు, పలు రకాల మత్స్య విత్తనాలు తదితర విషయాలను మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సాగులో మెలుకువలు, రవాణా, వ్యాపార సూత్రాలు తెలుసుకున్నారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో సదుస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకుడు లక్ష్మణరావు, మత్స్యశాఖ జేడీ కె. ఫణిప్రకాశ్, ఏకే రెడ్డి, నైపుణ్య శిక్షణ కేంద్రం అధికారి ఎం. విజయకృష్ణ, మత్స్యశాఖ సహాయ సంచాలకురాలు లావణ్య, పాల్గొన్నారు.

నకిలీ ఏసీబీ అధికారి అరెస్టు

... 5వ పేజీ తరువాయి

విచారణ చేయనున్నట్టు పోలీసులు తెలిపారు.

సుధాకర్‌కు టీడీపీ నేతలతో పరిచయాలు...

సుధాకర్‌కు టీడీపీ నేతలతో పరిచయాలు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. జీవీఎంసీ పదో వార్డు టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధిగా పేర్కొంటూ ఆ పార్టీ నేతలతో దిగిన ఫొటోలు అతని ఫోన్‌లో ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. అతని ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పీఎం పాలెం పోలీసులకు అప్పగించారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయంలో సుధాకర్ తరచూ కనిపిస్తుంటారని పోలీసులు సైతం చెబుతుండడం విశేషం.

యుద్ధ వాతావరణం

... 5వ పేజీ తరువాయి

తీసుకువచ్చారు. అక్కడే తాత్కాలిక వైద్య శిబిరం ఏర్పాటుచేసి ప్రాథమిక చికిత్స కూడా అందించారు. క్వీన్ మేరీ పాఠశాలపై దాడి జరిగిందని సైరన్ ద్వారా హెచ్చరించి, ఆ సమయంలో సిబ్బంది, విద్యార్థులంతా ప్రాణాలు కాపాడుకోవడానికి బెంచీల కింద దాక్కోవాలని సూచించారు. సిబ్బంది, పిల్లలంతా ఆ విధంగానే చేసి, ఒకరికి మరొకరు సాయం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చి దగ్గరుండి పర్యవేక్షించారు. దొండపర్తిలోని వాల్తేరు రైల్వే డీఆర్ఎం కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు మాక్ డ్రిల్ నిర్వహించాయి. అలాగే విశాఖపట్నం పోర్టులో కూడా అక్కడి సిబ్బంది ఈ కార్యక్రమం చేపట్టారు.

యువతకు ఆదర్శం 'అల్లూరి'

మన్యం వీరుడు సీతారామరాజు వర్ధంతి సభల్లో వక్తలు

భీమునిపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి) : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు యువతకు ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సభలు జరిగాయి. భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు కార్యాలయం ఆవరణలో వున్న అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన అల్లూరి జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, పంచాయతీ విస్తరణాధికారి కె. రమేష్‌నాయుడు, ఎంఈవో ఎం. శివరాణి, టీడీపీ నాయకులు గాడు తాతినాయుడు, కార్యాలయం ఏవో నగేశ్, సాయినాథ్, రవికుమార్ పాల్గొన్నారు. బీచ్‌రోడ్‌లో వున్న అల్లూరి థీమ్ పార్క్, మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న అల్లూరి విగ్రహాలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి పోరాటపటిమను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్ రమణ, కె. నాగరాజు, ఎం. సంజీవకుమార్, కె. అప్పన్న, జె. మురళి, ఎన్. రమణ, ఎస్. జోగారావు, కేఎస్‌ఆర్ కృష్ణారావు పాల్గొన్నారు.



మధురవాడ : ఏఎస్ఆర్ నగర్‌లో వేడుకలు

సాగర్‌నగర్ : సాగర్‌నగర్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద కాలనీవాసులు వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అల్లూరి పోరాటాన్ని వక్తలు కొనియాడారు.

మధురవాడ : ఏఎస్ఆర్ నగర్‌లోని అల్లూరి విగ్రహం వద్ద మధురవాడ పౌర సంక్షేమ సంఘం సభ్యులు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశరావు, ఎల్ఎస్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి బీజేపీ నాయకులు చక్రవర్తి, చింతాడ మోహన్‌రావు, మళ్ల రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

దివీస్‌కు సమ్మె నోటీసు

తగరపువలస, మే 7 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు ఈనెల 29న చేపట్టనున్న సమ్మె నోటీసును చిట్టివలస సీఐటీయూ నాయకులు దివీస్ కర్మాగారం అధికారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను బానిసలుగా చేయాలని చూస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జోన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్ మూర్తి, నాయకులు ఎస్. అప్పలనాయుడు, పి. సూర్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పాశర్ల రాజీనామా

సింహాచలం, మే 7 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్టు ఆ పార్టీ 98వ వార్డు నాయకుడు పాశర్ల ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీనామా లేఖను పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలాకు పంపించినట్టు చెప్పారు. వ్యక్తిగత కారణాల వల్ల మాత్రమే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశానన్నారు.

ఇద్దరు పిల్లలతో పాటు వివాహిత అదృశ్యం

పద్మనాభం, మే 6 (ఆంధ్రజ్యోతి) : ఇద్దరు పిల్లలతో పాటు వివాహిత అదృశ్యమైన ఘటనపై కేసు నమోదు చేసినట్టు పద్మనాభం పోలీసులు చెప్పారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం... మండలంలోని చిన్నాపురం గ్రామానికి చెందిన కోన లక్ష్మి (28) తన భర్త నారాయణతో గొడవ పడి ఈనెల 2న సాయంత్రం 6 గం.లకు తన ఇద్దరు పిల్లలు విష్ణువర్ధన్ (12), దుర్గా ప్రసాద్ (8)ను తీసుకుని వెళ్లిపోయింది. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో నారాయణ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ కె. సీతాపతి కేసు నమోదు చేశారు.

టెన్త్ విద్యార్థినులకు సన్మానం

తగరపువలస, మే 7 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన చిట్టివలస బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులను ఎంఈఓ శివరాణి, ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. 587 మార్కులు సాధించిన ఎం. వర్షిణి, 571 మార్కులు సాధించిన లావణ్యను ఉపాధ్యాయులు శాలువా కప్పి సన్మానించారు.

ఆమె ఎవరు?

... 5వ పేజీ తరువాయి

మహిళా అధికారిణి గతంలో నగరంలో పనిచేసినప్పుడు నోట్ల మార్పిడి కేసులో కానిస్టేబుల్ ద్వారా భారీగా డబ్బులు గుంజారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు ఆమెపై కేసు నమోదుచేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొన్నాళ్లపాటు సస్పెన్షన్‌లో ఉన్న ఆమె ప్రస్తుతం గుంటూరు జిల్లాలో పనిచేస్తున్నట్టు సమాచారం. నకిలీ ఏసీబీ అధికారితో కలిసి ఆమె ఏమైనా మోసాలకు పాల్పడ్డారా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్టు తెలిసింది.



స్వామివారి ఆలయంలో వరాహ మహాదేవన్ జీయర్‌స్వామి

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు



సింహాచలం, మే 7 (ఆంధ్రజ్యోతి) : తమిళనాడులోని శ్రీరంగంనకు చెందిన వరాహ మహాదేవన్ జీయర్ స్వామి, ఒడిశాకు చెందిన లక్ష్మీకాంత్ నాయక్ దాసుడు వరాహలక్ష్మీనృసింహస్వామిని బుధవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. అంతరాలయంలో లోక కల్యాణార్థం అనే సంకల్పంతో పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ పండితులు చతుర్వేద స్వస్తి వచనాలతో ఆశీర్వచనాలీయగా, పర్యవేక్షణాధికారి ప్రసాద్ స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

భీమిలి సబ్ పోస్టాఫీసుకు అవార్డు

భీమునిపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి) : పోస్టల్ శాఖ జీవిత బీమా పాలసీలు అత్యధికంగా కట్టించినందుకు స్థానిక సబ్ పోస్టాఫీసుకు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లభించింది. ఈమేరకు మంగళవారం విజయనగరం జిల్లా భోగాపురం మండలం సవరవిల్లి సన్‌రే విలేజ్ రిసార్ట్స్‌లో జరిగిన కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ చంద్రశేఖర్‌కు ఏపీ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కె. ప్రకాశ్ అవార్డు అందించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



యడ్ల వెంకటరావు భార్యకు చెక్కు అందిస్తున్న నాయకులు

మధురవాడ, మే 7 (ఆంధ్రజ్యోతి) : సింహగిరిపై గోడ కూలిన ఘటనలో మృతి చెందిన పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ దంపతుల కుటుంబాలకు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించినట్టు వైసీపీ భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన చంద్రంపాలెంలో మృతుల కుటుంబీకులకు రూ. 2 లక్షలు చొప్పున సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, స్థానిక నాయకులు పోతిన హనుమంతరావు, పోతిన శ్రీనివాసరావు, బొట్ట అప్పలరాజు, పేడాడ రమణకుమారి, పిళ్లా సూరిబాబు, వంకాయల మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

సింహాచలం : గోడ కూలి మృతి చెందిన యడ్ల వెంకటరావు కుటుంబానికి వైసీపీ నేతలు రూ. 2 లక్షల చెక్కు అందించారు. మృతుడు భార్య వరలక్ష్మికి ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 98వ వార్డు వైసీపీ నేత కొలుసు ఈశ్వరరావు, అడివివరం సహకార పరపతి సంఘం పాలక మండలి అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పీతల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

జయహో భారత్

ఎండాడ, మే 7 (ఆంధ్రజ్యోతి) : ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసిన వైమానిక దళాన్ని అభినందిస్తూ ఎండాడ ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో యువకులు బుధవారం బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ జెండా పట్టుకుని జయహో అంటూ నినాదాలు చేశారు.



సముద్ర తీరంలో భారీ ఎత్తున బాణసంచా పేల్చివేత

మంగమారిపేటలో లంకా దహనం

భీమునిపట్నం,మే 7 (ఆంధ్రజ్యోతి) :మంగమారిపేటలో ఎర్నిమాంబ తల్లి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి లంకా దహనం నిర్వహించారు. ఆలయానికి సమీపంలోని సముద్ర తీరంలో భారీ ఎత్తున రావణాసురుడు లంక సెట్ ఏర్పాటు చేసి, రాత్రి దాన్ని బాణసంచా బాంబులతో పేల్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గంటా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గరికిన యల్లయ్య(కింగ్)ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

కొత్తగా బియ్యం కార్డులు

... 5వ పేజీ తరువాయి

ఉద్యోగులు చెబుతున్నారు. జిల్లాలో గడచిన రెండున్నరేళ్లలో బియ్యం కార్డు కోసం సుమారు రెండు వేల మంది వరకూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గతంలో స్పందన)లోనే ఎక్కువగా వస్తుంటాయి. జిల్లాలో ప్రస్తుతం 5.29 లక్షల బియ్యం కార్డులు ఉండగా, వాటిలో 15,91,448 మంది సభ్యులు (యూనిట్లు) ఉన్నారు. వారికి ప్రతి నెల రమారమి ఎనిమిది వేల టన్నుల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇదిలావుండగా రేషన్ కార్డుల్లో మార్పులకు కూడా ప్రభుత్వం అవకాశం వచ్చింది. ఉదాహరణకు ఒక ఇంట్లో యజమాని తన కుమారుడికి వివాహం చేసిన తరువాత కోడలి పేరును కార్డులో చేర్చాలి. అలాగే కుమార్తె పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్లిపోతే కార్డు నుంచి పేరు తొలగించాలి. ఇంకా కొడుకు, కోడలు కొత్తకాపురం పెట్టుకుంటే వారికి వేరుగా కార్డు కావాలి. ఇటువంటి వారంతా మార్పు కోసం చాలాకాలం నుంచి ఎదురుచూస్తున్నారు. కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లై అత్తవారింటికి వెళ్లినా ఆమె ఆధార్ నంబరు అనుసంధానం చేసి ఉండడంతో కార్డు రద్దు అయినట్టు గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదులు వచ్చాయి. తాజా నిర్ణయం మేరకు కొన్ని కార్డులు పునరుద్ధరణకు అవకాశం ఉంది. నగరానికి అనేక ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చే వారంతా కొత్త కార్డుకు దరఖాస్తు చేసుకుంటారని, దీంతో నగరంలో కార్డుల సంఖ్య పెరుగుతుందని పౌర సరఫరాల అధికారులు అంచనా వేస్తున్నారు.

మహిళా ఖాకీ దందా

... 5వ పేజీ తరువాయి

చెప్పినట్టు చేయాల్సిందేనని, కాదని ఎంత తాపత్రయపడినాసరే ఆమె చెప్పినట్టే జరుగుతుందని, కాబట్టి భర్తతో విడాకులు తీసుకోవాలని ఒత్తిడి చేశారు. ఈ కేసులో బాధితురాలి భర్త నుంచి సదరు మహిళా అధికారిణికి డబ్బులు అందాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో బాధితురాలు మంగళవారం రాత్రి నేరుగా సీపీ శంఖబ్రతబాగ్చికి ఫోన్ చేసి తన పరిస్థితితో పాటు మహిళా పోలీస్ అధికారిణి తరఫున ప్రైవేటు వ్యక్తి ఫోన్ చేసి విడాకులు తీసుకోవాలని ఒత్తిడి చేశారని ఫిర్యాదు చేశారు. సీపీ వెంటనే నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ అప్పలరాజుకు ఫోన్ చేసి ఆ కేసును వేరొక అధికారికి అప్పగించడంతోపాటు బాధితురాలికి ఫోన్ చేసి మహిళా పోలీస్ తరఫున మాట్లాడుతున్నానని చెప్పిన వ్యక్తిపై కేసు నమోదుచేయాలని ఆదేశించారు. అలాగే మహిళా పోలీస్ అధికారిపై ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీనిపై సీపీ శంఖబ్రత బాగ్చి వివరణ కోరగా తనకు ఒక మహిళ ఫోన్ చేసి, మహిళా పోలీస్ స్టేషన్‌లోని అధికారిపై ఫిర్యాదుచేయడం వాస్తవమేనని, ప్రైవేటు వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఆదేశించామన్నారు. బాధితురాలు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే అధికారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

సొసైటీ ఉద్యోగులకు పీఆర్‌సీనా!?

... 5వ పేజీ తరువాయి

ఒకరు కలిసి ఇదంతా ప్లాన్ చేశారని, దీనికి కూటమి నాయకులు సహకరిస్తున్నారని తెలిసింది. విజయవాడ నుంచి మౌఖికంగా చెప్పినందున పీఆర్‌సీ ఇచ్చామని కార్పొరేట్ కార్యాలయం నమ్మబలుకుతోంది. దీనిపై సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి, జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వానికే లేఖ రాయాలని సంఘాలు సమాయత్తవుతున్నాయి.

డైట్ లెక్చరర్లుగా ఉపాధ్యాయులు

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్య, శిక్షణ సంస్థ కేంద్రాల (డైట్...డిస్ట్రిక్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్)లో అధ్యాపకులుగా మూడేళ్లపాటు డిప్యూటేషన్‌పై పనిచేయడానికి ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీ టీచర్లు నియమితులయ్యారు. గత నెలలో రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించిన విద్యా శాఖ...తాజాగా జిల్లాల వారీగా ఎంపికైన వారి జాబితా విడుదల చేసింది. భీమునిపట్నం డైట్‌లో పనిచేయడానికి ఉమ్మడి విశాఖ జిల్లాలో 13 మందిని ఎంపిక చేశారు. సైకాలజీ లెక్చరర్‌గా నక్కపల్లి జడ్పీ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కె.శాంతి, ఫిలాసఫీ, సోషియాలజీకి చీడికాడ మండలం అప్పలరాజుపురం జడ్పీ పాఠశాల స్కూలు అసిస్టెంట్ పి.శ్రీనివాస్, ఆనందపురం మండలం బోయపాలెం జడ్పీ పాఠశాల స్కూలు అసిస్టెంట్ ఎం.వెంకటరమణ, ఇంగ్లీష్ సబ్జెక్టుకు అనకాపల్లి మండలం కూండ్రం జడ్పీ పాఠశాల స్కూలు అసిస్టెంట్ ఎం.అబ్దుల్ ఆషా, గొలుగొండ మండలం గుండుపాలెం జడ్పీ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కె.జనార్దనరావును నియమించారు. గణితానికి సీనియర్ లెక్చరర్‌గా కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఎస్.ఉదయశేఖర్, లెక్చరర్లుగా పెదగంట్యాడ మండలం నడుపూరు జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సీహెచ్ శ్రీధర్, కోటవురట్ల మండలం పాములవాక జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ వి.వసుంధర, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌కు కోటవురట్ల మండలం వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అల్లాఉద్దీన్, బయాలజీ/ఫిజిక్స్ లెక్చరర్‌గా కోటవురట్ల బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఎం.ఆనందరాజు ఎంపికయ్యారు. సైన్స్ విభాగంలో సీనియర్ లెక్చరర్‌గా కశింకోట మండలం నర్సింగబిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం బి. సునీత, బోటనీ/జువాలజీ లెక్చరర్‌గా ఆనందపురం జడ్పీ ఉన్నత పాఠశాల స్కూలు అసిస్టెంట్ ఆర్.శుభలక్ష్మి, ఫిజిక్స్, కెమిస్ట్రీ లెక్చరర్‌గా నగరంలోని చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సీహెచ్ స్వామిని ఎంపిక చేశారు. డైట్‌కు ఎంపికైన హెచ్ఎం/స్కూలు అసిస్టెంట్లు ఆయా పాఠశాలల్లో రిలీవ్ కావాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది.

సాంకేతికత వినియోగంతో పనిభారం తగ్గించుకోండి

- కేంద్ర కారాగారం సిబ్బందికి రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ అంజన్ కుమార్ సూచన
- ఖైదీల సమస్యల పరిష్కారానికి చర్యలు
- కారాగారంలో అన్ని బ్లాకుల పరిశీలన, ఖైదీలతో మాటామంతీ



ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర జైళ్ళశాఖ డీజీ అంజన్‌కుమార్



జైలులో వివిధ బ్లాక్‌లు పరిశీలిస్తున్న డీజీ

ఆరిలోవ, మే7 (ఆంధ్రజ్యోతి) : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా కేంద్ర కారాగారంలో గల గార్డినింగ్ ఉద్యోగులు పని భారం తగ్గించుకోవాలని రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ అంజన్ కుమార్ జైళ్ళశాఖ సిబ్బందిని సూచించారు. ఆయన బుధవారం విశాఖ కేంద్రకారాగారంలో అన్ని బ్లాకులను సందర్శించారు. తొలుత ఆయన సూపరింటెండెంట్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. విధివిధానాలను గురించి జైలు సూపరింటెండెంట్ మహేష్‌బాబును, ఇతర సిబ్బందిని అడి గి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట గల వివిధ వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. సాగు చేస్తున్న పంటల గురించి ఓపెన్ ఖైదీలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం జైలులో ఖైదీలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొందరితో మాట్లాడి ఎన్ని సంవత్సరాల నుంచి శిక్ష అనుభవిస్తున్నారు. ఏం నేరం చేశారు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జైలులో సదుపాయాలు, శిక్షణ గురించి ఆరా తీశారు. ఉపాధి శిక్షణ పొందడం వల్ల జైలు నుంచి విడుదలైన తర్వాత సమాజంలో చక్కగా బతకడానికి అవకాశం ఉంటుందని సూచించారు. కొందరు ఖైదీలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించాలని జైలు అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన జైలులో గల అన్ని బ్లాకులను సందర్శించారు. ఫ్యాక్టరీలో చేపడుతున్న పనులు పరిశీలించారు. ఆస్పత్రి పరిశీలించి అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అక్కడ ఉన్న ఖైదీలతో మాట్లాడారు.

అంతకుముందు జైలు అధికారులతో సమావేశమైన ఆయన ప్రభుత్వం ఇప్పుడు వాట్సాప్ గవర్నెన్స్, ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేస్తుందని, వీటిని అనుసరించడం ద్వారా సిబ్బంది పని భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ముఖ్యంగ వాట్సాప్ గవర్నెన్స్ సమాచారం పొందడం, పంపడం వంటివి వేగవంతంగా, సులభంగా చేయవచ్చన్నారు. జైలులో నిఘా వ్యవస్థ పటిష్ఠతకు త్వరలో చర్యలు తీసుకుంటున్నట్టు డీజీ వెల్లడించారు.

అనంతర డీజీ జైలులో ములాఖత్‌లు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. జైలు ఏఐ అమలులోకి వస్తే దూరంలో ఉన్న ఖైదీలు తమ కుటుంబ సభ్యులతో వీడియోలోమాట్లాడుకునే సౌలభ్యం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జైళ్ళ శాఖ ఉపశాఖాధికారి కిరణ్, కోస్తాంధ్ర పర్యవేక్షణాధికారి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ సన్నద్ధతపై ఎన్‌డీఆర్‌ఎఫ్ మాక్‌డ్రిల్



యుద్ధ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్న కమాండింగ్ అధికారి తాపస్ మండల్

వెంకోజీపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : పాక్‌తో యుద్ధం జరిగితే ప్రజలు భయాందోళన చెందకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయమై బుధవారం ఏయూలో ఎన్‌డీఆర్‌ఆఫ్ బృందాలు మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధం జరిగేటప్పుడు ప్రజలను ఏ విధంగా రక్షించాలి, ప్రజల్లో యుద్ధంపై అవగాహన తేవడం కోసం ఈ మాక్‌డ్రిల్‌ను నిర్వహించినట్టు కమాండింగ్ అధికారి తాపస్ మండల్ పేర్కొన్నారు. యుద్ధ సమయంలో ప్రజలకు ఎటువంటి సహాయం అందించాలి, ప్రాథమిక చికిత్సను కల్పించడం వంటి అవగాహన కార్యక్రమం ఎన్‌సీసీ కెడెట్‌లకు అవగాహన కల్పించామన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లతో ఈ మాక్‌డ్రిల్‌ను నిర్వహించడంతో పాటు సహాయ సహకారాలపై క్యాడెట్లకు సూచనలు కూడా చేశామన్నారు. విశాఖ ప్రాంతంలో కోస్టల్ ఏరియా అధికంగా ఉందని, 1971లో జరిగిన దాడిలో తూర్పు నావికదళం సమర్థవంతంగా అడ్డుకుందని, అలాగే ప్రస్తుతం కూడా అడ్డుకుంటామని చెప్పారు. సింధూర ఆపరేషన్ ద్వారా పాకిస్తాన్‌కుగట్టి జవాబు ఇచ్చామన్నారు. ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా చూడాలనే కేంద్రం సూచనలతో ఈ మాక్‌డ్రిల్ నిర్వహించామన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు నిర్వహించాలనేది ముఖ్య ఉదేశమన్నారు. విశాఖపట్నం కేటగిరి-2 ప్రమాదంలో ఉందని, ముంబై తరువాత విశాఖలో మేజర్ సంస్థలు ఉన్నాయని, హెచ్‌పీసీఎల్, హార్బర్ వంటి పెద్ద పెద్ద కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయని, దేశవ్యాప్తంగా 15 రోజులు సరిపడే పెట్రోలు నిల్వ చేసే సంస్థ విశాఖలో ఉందని, వీటన్నింటిని రక్షణ ఇవ్వాలంటే తూర్పు నావిక దళం ఉందన్నారు. కాబట్టి తెలుగు రాష్ట్రాల ప్రజలను రక్షించేందుకు ఈ ప్రత్యేక మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో రెండు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఉన్నాయని, 15 నిమిషాల్లో మేం సిద్ధం కాగలమన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, మే 7 (ఆంధ్రజ్యోతి) : విమ్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు జోన్-3 (ఆపరేషన్స్) ఈఈ పోలాకి శ్రీని వాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యు కాలనీ ఫీడర్ నిర్వహణ పనులు చేపడుతుండడంతో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విశాలాక్షినగర్, రెవెన్యూ కాలనీ, కైలాసగిరి, షిర్డీ సాయి వెటర్నరీ కాలనీ, చలపతి నగర్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉగ్రవాదులపై దాడి సరైన చర్య

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు

సీతమ్మధార, మే 7, (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో భారత సైనిక దళాలు మంగళవారం అర్ధరాత్రి దాటాక ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్ర స్థావరాలను మట్టుబెట్టడం సరైన చర్య అని వైసీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కెకె రాజు పేర్కొన్నారు. భారత సైనిక దళాలు సాధించిన ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై సైనిక దాడి అనివార్యమని దేశ సౌర్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి మన పౌరులను రక్షించుకోవడం ముఖ్యమన్నారు. కశ్మీర్‌లోని పహలామ్‌లో ఉన్న బైసరన్ వ్యాలీకి పర్యాటకులుగా వెళ్లిన అమాయక పౌరులపై ఉగ్రవాదులు దాడి చేయడం అమానుషమన్నారు. దేశం యావత్తు భారత సైనిక బలగాలకు అండగా ఉండాలని కెకె రాజు కోరారు. ఈ చర్యతో భారత్ సత్తా మరోసారి స్పష్టమైందని కేకే రాజు పేర్కొన్నారు.

మేయర్‌ను కలిసిన బీసీ సంఘం నాయకులు



మేయర్ పీలా శ్రీనివాసరావును కలిసిన బీసీ నాయకులు

వెంకోజీపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస రావును జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో మాజీ శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు ఆధ్వర్యంలో పలువురు బీసీ సంఘం నాయకులు, ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం తరఫున బీసీ కులాలకు సంబంధించిన ప్రతినిధులు వినతిపత్రాలను మాజీ ఎమ్మెల్సీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆధ్వర్యంలో మేయర్‌కు అందించారు. ఈ సందర్భంగా వెనుకబడిన కులాల్లో ఉన్న వారికి జీవీఎంసీ తరఫున అందాల్సిన ఆర్థిక, సంక్షేమ పథకాలను సకాలంలో అందించాలని కోరారు. సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వెనుకబడిన కులాల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, వారి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అలాగే జీవీఎంసీ తరఫున బీసీ సంక్షేమానికి సంబంధించి ఆర్థికపరమైన ప్రయోజనాలు, సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడం జరుగుతందని సంఘ నేతలకు మేయర్ హామీ ఇచ్చారు.

పార్కులో క్రీడా సామగ్రి తొలగింపు

- కళావేదిక తొలగింపును అడ్డుకున్న కాలనీ వాసులు
- కార్పొరేటర్ ఆదేశాలతోనే ఇలా చేశామంటూ చెప్పిన టౌన్ ప్లానింగ్ అధికారులు
- కార్పొరేటర్, అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం



పార్కులో పెకిలించి పడేసిన క్రీడా సామగ్రి



కళావేదిక కూల్చివేతకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు

మద్దిలపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన జీవీఎంసీ అధికారులే ప్రభుత్వ ఆస్తులుధ్వంసం చేశారు. పిఠాపురం కాలనీ జీవీఎంసీ పార్కులో అడ్డగోలుగా క్రీడా పరికరాలను తొలగించారు. స్థానిక కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆదేశాలతో బుధవారం మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో ఎక్స్‌కవేటర్లతో పార్కుపై విరుచుకుపడ్డారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలను పెకిలించి పడేశారు. ఆ శబ్దాలకు కాలనీ వాసులు తేరుకుని వచ్చేలోపే ఆట పరికరాలన్నీ నేలమట్టం చేసేశారు. అనంతరం పార్కులోని కళావేదిక కూల్చడానికి వెళుతుండగా, కొందరు కాలనీ వాసులు కళావేదికకు అడ్డంగా నిల్చున్నారు. తమను దాటుకుని వెళ్లి కూల్చాలని భీష్మించుకు కూర్చున్నారు. టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ టీపీఎస్ నారాయణ, సచివాలయ కార్యదర్శి జ్యోతితో వారంతా వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేంటని ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు టౌన్‌ప్లానింగ్ అధికారులు బదులిస్తూ పార్కులో ఉన్న వస్తువులన్నీ తొలగించాలని కార్పొరేటర్ మూర్తి చెప్పారని, ఆయనతో మాట్లాడుకోవాలని సమాధానమిచ్చారు.

దీంతో ఆగ్రహానికి గురైన కాలనీ వాసులు 'కార్పొరేటర్‌కు పెళ్లి, పిల్లలు లేరు.. ఆయన అలానే చెబుతారు మాకు పిల్లలున్నారు వారంతా ఇక్కడే ఆటలాడుతుంటారు' అంటూ ఘాటుగా సమాధానమిచ్చారు. ఇక్కడ పార్కు 35 ఏళ్ల నుంచి ఉందని, ఎన్నడూ ఇలాంటి విధ్వంసాలు చూసి ఎగురమన్నారు. పీతల మూర్తియాదవ్ కార్పొరేటర్ అయినప్పటి నుంచి వార్డులో కూల్చివేతలు ప్రారంభమయ్యాయని ధ్వజమెత్తారు. పార్కులో ఆట వస్తువులు ఏర్పాటు, కళావేదిక నిర్మాణం జీవీఎంసీ చేపట్టిందని గుర్తు చేశారు. జీవీఎంసీ ఆస్తులను జీవీఎంసీ ధ్వంసం చేయడమేంటని విమర్శించారు.

టౌన్‌ప్లానింగ్ అధికారులు కార్పొరేటర్‌కు తొత్తులుగా పని చేస్తూ ప్రజా ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం 22వ వార్డుపై దృష్టి సారించి కార్పొరేటర్ మూర్తియాదవ్ నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరారు.

వైభవంగా పోలమాంబ కలశాల ఊరేగింపు



కలశాలతో ఊరెగింపుగా వెళ్తున్న భక్తులు

మద్దిలపాలెం, మే7 (ఆంధ్రజ్యోతి) : శివాజీపాలెంలో పోలమాంబ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన కలశ బిందెల ఊరెగింపు వైభవంగా సాగింది. సుమారు 200 మంది మహిళలు కలశాలను తలపై పెట్టుకుని గ్రామోత్సవాల్లో పాల్గొన్నారు. ఊరెగింపు పూర్తి చేసి కలశ బిందెల నీటితో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సాయంత్రం కృష్ణుడు ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. శ్రీకృష్ణ సేవా సంఘం అధ్యక్షుడు దువ్వి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బుద్దల కృష్ణ, కోశాధికారి దువ్వి వెంకటస్వామి, కార్యనిర్వహక కార్యదర్శి చెల్లిబోయిన సునీల్‌కుమార్, కార్యదర్శులు మువ్వల మౌళి, ఎం.హరిప్రసాద్, సాంబశివరావు, ఒమ్మి అప్పారావులు ఉత్సవాలను పర్యవేక్షించారు.

సింహగిరి దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు వైసీపీ ఆర్థిక సహాయం



వెంకటరత్నం భర్త కనకరావుకు నగదును అందజేస్తున్న కేకే రాజు, వైసీపీ నేతలు

వెంకోజీపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం చందనోత్సవం రోజున జరిగిన దుర్ఘటనలో మరణించిన 15వ వార్డుకు చెందిన పైలా వెంకటరత్నం, గుజ్జరి మహాలక్ష్మి కుటుంబీకులకు వైసీపీ ఆర్థిక సహాయం కింద ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున అందజేశారు. బుధవారం పాత వెంకోజీపాలెంలోని ఉమానగర్‌లో మృతుల కుటుంబీకులకు పార్టీ నగర అధ్యక్షుడు కె.కె.రాజు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ తూర్పు నియోజకవర్గం పరిశీలకులు మొల్లి అప్పారావు, 15వ వార్డు పార్టీ ఇన్‌చార్జి నడింపల్లి కృష్ణంరాజు, గొలగాని త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

'సింధూర్'తో భారత్ సత్తా మరోసారి రుజువైంది

- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



ఆశీల్‌మెట్టలో టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేస్తున్న వాసుపల్లి తదితరులు

సిరిపురం, మే 7 (ఆంధ్రజ్యోతి) : పాకిస్తాన్‌ను నామరూపాలు లేకుండా చేయగలిగే సత్తా భారతదేశానికి ఉందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పేర్కొన్నారు. భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై బుధవారం ఆశీలమెట్టలో ఆయన ఆధ్వర్యంలో పలువురు యువకులు టపాసులు కాల్చి 'జైభారత్..' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌తో భారతదేశ గౌరవం, సార్వభౌమత్వం మరోసారి చాటి చెప్పేలా అయిందన్నారు. భారత్‌పై దాడి చేస్తే పాకిస్తాన్ కేవలం వారం రోజుల్లోగా మూడు ముక్కలైపోతుందన్నారు. దేశ రక్షణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న కట్టుదిట్టమైన నిర్ణయాలు అభినందనీయమన్నారు.

మేయర్‌తో ద ఒలింపిక్ సంఘం భేటీ

విశాఖపట్నం, స్పోర్ట్సు, మే7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ మేయరుగా ఎన్నికైన పీలా శ్రీనివాస రావును ద ఒలింపిక్ సంఘం ప్రతినిధులు బుధవారం కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జీవీఎంసీ నిర్వహించే వేసవి క్రీడా శిబిరాల నిర్వహణపైద ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ పలు వివరాలతో కూడిన వినతిపత్రాన్ని మేయరుకు అందజేశారు. ఈ ఏడాది నిర్వహించే శిక్షణా శిబిరాల్లో అన్ని క్రీడాంశాలకు సమ ప్రాధాన్యం కల్పించి, వర్ధమాన ఔత్సాహిక చిన్నారి క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. దీనిపై మేయర్ స్పందిస్తూ జీవీఎంసీ స్కూళ్ల నుంచి అంతర్జాతీయ, జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దే విధంగా క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి ఎం.నారాయణరావు, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మధ్య కొట్లాట : ఒకరికి గాయాలు

- పోలీసులకు ఫిర్యాదు

ఎంవీపీ కాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఓ ప్రైవేటు కళాశాలలో గురువారం విద్యార్థుల మధ్య జరిగిన గలాటా పోలీసుల వరకూ వెళ్లింది. బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిపై అదే కళాశాలలో చదువుతున్న మరో విద్యార్థి దాడికి పాల్పడ్డాడు. విద్యార్థి తలపై రాడ్డు, ఇటుకతో కొట్టినట్టు బాధిత విద్యార్థి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు బాధిత విద్యార్థిని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ప్రాథమిక విచారణ చేపట్టారు. కళాశాలలో ఇతర విద్యార్థుల నుంచి వివరాలు సేకరించడం, సీసీ ఫుటేజీ వంటివి పరిశీలిస్తున్నారు. గత కొంత కాలంగా ఈ ఇద్దరి విద్యార్థుల మధ్య ఘర్షణ జరుగుతున్నట్టు సమాచారం. గొడవ జరుగుతున్నా కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడంతో పోలీసులు యాజమాన్య తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

అల్లూరికి నివాళి

వెంకోజీపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని ఏయూ న్యాయ కళాశాల పక్కనే ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఏయూ ఉపకులపతి జీపీ రాజశేఖర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి, ప్రజలలో స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించి బ్రిటీష్ వారిపై పోరాటాన్ని చేసిన స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి జీవితం యువతకు ఎంతోస్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెక్టార్‌ఎన్.కిషోర్‌బాబు, రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయ రావు, ప్రిన్సిపాల్ ఆచార్య కె.సీతామాణిక్యం, డి.నగరాజకుమారి పాల్గొన్నారు.

'సింధూర్'కు సంఘీభావం

- జన జాగరణ సమితి ఆధ్వర్యంలో సైనికులకు సలామ్



విక్టరీ స్తూపం వద్ద జాతీయ పతాకాలు చేబూచి సంఘీభావం తెలుపుతున్న జన జాగరణ సమితి ప్రతినిధులు

బీచ్ రోడ్డు, మే 7 (ఆంధ్రజ్యోతి) : పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన నేపథ్యంలో బుధవారం జన జాగరణ సమితి ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ వద్ద జాతీయ జెండాలతో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ ఎస్ఎల్ఎన్ వాసు మాట్లాడుతూ భారత సైనికులు పాకిస్థాన్‌పై విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు అన్యాయంగా భారతీయులపై దాడి చేయడం దుర్మార్గ చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ఆపరేషన్ సింధూర్‌తో భారత్ గట్టి సమాధానం చెప్పిందని, భారత్ నిర్వహించిన ఈ ఆపరేషన్‌ను ఉగ్రవాదులపై దాడిగా అంతా భావిస్తున్నారన్నారు. ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టేలా భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందని చెప్పారు. అనంతరం 'జీతేగా.. ఇండియన్ ఆర్మీ జీతేగా...", "భారత్ మాతాకి జై" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జన జాగరణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు

- 20 రోజులకు రూ.13,50,693 ఆదాయం



హుండీ ఆదాయం లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో శిరీష

సిరిపురం, మే 7 (ఆంధ్రజ్యోతి) : శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. గడిచిన 20 రోజులకు రూ.13,50,693 నగదు లభించినట్టు ఆలయ ఈవో కె.శిరీష, ఫ్యామిలీ ఫౌండర్ మెంబర్ టి.ఆర్.చోళన్ తెలిపారు. దేవాలయ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన హుండీ లెక్కింపులో వెండి 0-192 గ్రాముల 700 మిల్లీగ్రాములు, యుఎస్ఏ డాలర్లు 19, శ్రీలంక కరెన్సీ 300 వచ్చినట్టు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో శ్రీవెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, దేవదాయ, ధర్మాదాయ శాఖ తనిఖీదారులుగా కె.గాయత్రి, దేవాలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, డి.ఎస్.ప్రసాద్, బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

నిర్మాణ పనులను నెలాఖరులోగా పూర్తిచేయాలి

- అధికారులకు వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్ ఆదేశం



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ కేఎస్ విశ్వనాథన్

సిరిపురం, మే 7 (ఆంధ్రజ్యోతి) : వీఎంఆర్డీఏ చేపడుతున్న పలు ప్రాజెక్టు పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని వీఎంఆర్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఎన్ఏడీ జంక్షన్‌లో వీఎంఆర్డీఏ సంస్థ ఎన్ఏడీ ఫ్లైఓవర్‌లో భాగంగా నిర్మిస్తున్న రైల్ ఓవర్ బ్రిడ్జి పనుల పురోగతిని పరిశలించారు. ఆర్వోబీ కంపోజిట్ స్టీల్ గెడ్డర్స్‌ను అతి జాగ్రత్తగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఇంజనీర్లు బలరామరాజు, మధుసూదన్, విశ్వనాథ్, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **హిట్** : జగదాంబ, సంగం, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **రెట్రో** : మెలోడి, శరత్, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి)
- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి** : సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2** : శ్రీలీలామహల్, సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **కోర్ట్** : వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 13, వంకాయలు (తెలుపు) 30, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 22, పచ్చిమిర్చి 20, కాకరకాయలు 34, బీరకాయలు 36, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 28, క్యాబేజి 15, క్యారెట్ 28 దొండకాయలు 22, బంగాళ దుంపలు 20, అరటికాయ (పె)9, మునక్కాడలు (కిలో) 48, అల్లం (పాతది)44, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 100, బద్ధచిక్కుడు 46, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 74, కీరదోస 34, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 28 చిలగడ దుంపలు 36, కంద 80, దేముడు చిక్కుడు 44, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడి కాయ 30, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	505
విజయనగరం	509
శ్రీకాకుళం	509

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	130
లైవ్ ధర	150
విత్ స్కిన్	270
స్కిన్‌లెస్	280

క్రీడా ప్రాంగణాలు కళకళ

» రైల్వే వేసవి క్రీడా శిబిరాల్లో ఉత్సాహంగా చిన్నారులు » ఉదయం, సాయంత్రం వేళ శిక్షణ కేంద్రాలకు బాలలు » ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు

విశాఖపట్నం, స్పోర్ట్సు, మే 7 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బొహ్రా ఆలోచనల మేరకు చిన్నారులలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి అంతర్జాతీయ స్థాయిలో రాణించే స్థాయికి తీర్చిదిద్దడమే ప్రాథమిక లక్ష్యంగా వాల్తేరు రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న వార్షిక వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో జరుగుతున్న శిబిరాల్లో వర్ధమాన ఔత్సాహికులు క్రీడా మెళకువల అభ్యసిస్తూ ఉత్సాహంగా సాధన చేస్తున్నారు. ఐదు నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు దాదాపు 40 రోజుల పాటు సాగే ఈ శిబిరాల్లో కేవలం రైల్వే ఉద్యోగుల పిల్లలకే కాకుండా ఇతరులకు కూడా ప్రవేశం కల్పించడంతో రైల్వే క్రీడా


ఫుట్‌బాల్ శిక్షణలో బాలురు

ప్రాంగణాలు కళకళలాడుతున్నాయి. రైల్వే ఫుట్‌బాల్ అథ్లెటిక్స్ గ్రౌండ్‌లో ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో శిక్షణ జరుగుతుండగా..... రైల్వే ఇండోర్ స్పోర్ట్సు ఎన్‌క్లేవ్‌లో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ క్రీడాంశాలలో శిక్షణా శిబిరాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. అలాగే వాల్తేరు రైల్వే ప్రధాన క్రీడా సముదాయం ప్రాంగణాల్లో వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, స్కేటింగ్, లాన్ టెన్నిస్ వంటి క్రీడాంశాలలో మెలుకువల శిక్షణ జరుగుతోంది.

కాగా, వాల్తేరు రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జ్యోత్స్న బొహ్రా మార్గదర్శకంలో జరుగుతున్న యోగా శిబిరంలో చిన్నారులు చురుగ్గా పాల్గొని మానసిక, శారీరక పటిష్టతను పెంపొందించే ఆసనాలను అభ్యసిస్తున్నారు. అథ్లెటిక్స్, బాక్సింగ్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ వంటి వివిధ క్రీడాంశాలలో రైల్వే సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లు శిక్షణ ఇస్తూ చిన్నారులను క్రీడాకారులుగా తీర్చుదిద్దుతున్నారు. అయితే సిమ్మింగ్, క్రికెట్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడాంశాల కోచింగ్ శిబిరాలకు చిన్నారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కొన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం నుంచి వేసవి సెలవులు రావడంతో క్రీడా శిక్షణా శిబిరాలలో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో రైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ ప్రతినిధులు చిన్నారులను ప్రోత్సహిస్తున్నారు.


స్విమ్మింగ్ శిక్షణ పొందుతున్న చిన్నారులు


క్రీడా నైపుణ్య సాధనలో బాలలు బిజీబిజీ..

ముగిసిన ఇంటర్ హోటల్స్ క్రికెట్ టోర్నీ

విశాఖపట్నం, స్పోర్ట్సు, మే 7 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఇంటర్ హోటల్స్ క్రికెట్ టోర్నీలో పామ్ బీచ్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోగా, నోవాటెల్ భీమిలి రిసార్ట్స్ రన్నరప్‌గా నిలిచింది. బుధవారంజరిగిన ఫైనల్స్‌లో పామ్ బీచ్ 41 పరుగుల తేడాతో నోవాటెల్ భీమిలి రిసార్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటిం గ్ చేసిన పామ్ బీచ్ నిర్ణీత 16 ఓవర్లలో ఏడు వికెట్లకు 126 పరుగులు చేయగా, లక్ష్య చేదనలో నోవాటెల్ భీమిలి రిసార్ట్స్ నిర్ణీత 16 ఓవర్లకు తొమ్మిది వికెట్లు నష్టపోయి 85 పరుగులు మాత్రమే చేసి ఓటమి చెందింది. టోర్నీ ముగింపు కార్యక్రమానికి హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ పవన్ కార్తీక్ హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

న్యాయ సలహా కేంద్రం ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలి

» అంగన్‌వాడీ కార్యకర్తలకు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి సన్యాసినాయుడు సూచన

మద్దిపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : న్యాయ సలహా కేంద్రాల ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించేప్రయత్నంలో అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది భాగస్వామ్యం కావాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి జిల్లా సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. బుధవారం ఆర్ అండ్ బీ జంక్షన్ సమీపంలో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఉచిత న్యాయసలహాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా మహిళలు గృహహింస, వేధింపుల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించే విధంగా తీసుకొచ్చిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు భారత ప్రభుత్వం ఈ-శ్రమ్ యోజనను ప్రారంభించిందని, అన్ని రంగాల్లో ఉన్న అసంఘటిత కార్మికుల వివరాలను సేకరించి వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడానికి ప్రభుత్వం ఈ-శ్రమ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించిందన్నారు. అసంఘటిత రంగంలో పని చేసే ఏ వ్యక్తి అయిన ఈ-శ్రమ్ కార్డు ఫారమ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సీడీపీవోలు ఎంవీ రమణకుమారి, ఎం.శ్రీలత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.నరేష్, పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ సన్యాసినాయుడు

ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం

అక్కయ్యపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 42వ వార్డు రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయి ధ్యాన మందిరంలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయం ప్రాంగణంలో 108 మంది మహిళలు స్వహస్తాలతో అమ్మవారికి కుంకుమ పూజ, పంచామృతాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో సాయి ధ్యానమందిరం వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, ఆర్య వైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖ కవి, రచయిత చల్లా రాంబాబు

అలరించిన కవి సమ్మేళనం

సీతంపేట, మే 7, (ఆంధ్రజ్యోతి): సీతంపేట రాజేంద్రనగర్‌లో గల ప్రిజమ్ కళాశాలలో సహృదయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కవి సమ్మేళనం సాహితీప్రియులు, ఆహుతులను అలరించింది. సభకు అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ కవి గమ్యం, కర్తవ్యం మనిషి కన్నీళ్లు తుడవడం, కవిత్వం ప్రపంచ గతిని నిర్దేశించే దీపస్తంభం వంటిదని, కవికి జ్ఞానంకంటే ప్రేమతోనే పని ఉందన్నారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ రచయిత చల్లా రాంబాబు మాట్లాడుతూ కవిత్వంలో ఒక భాగమే గజల్ అన్నారు. కవిత్వం అక్షర తాండవం, అన్వేషణ, తీరని ఆవేదన, పద విన్యాసం, ఉద్వేగం, ఆవేశం అని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీ విశ్లేషకులు డాక్టర్ డీవీ సూర్యారావు మాట్లాడుతూ కవిత్వం సర్వజనీకమని, స్వరకాలాత్మికమన్నారు. కవి, దర్శానికుడు, తాత్వికుడు, ప్రవక్తగా అభివర్ణించారు. పలువురు కవులు, రచయితలు నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. కార్యక్రమంలో సీహెచ్ చిన సూర్యనారాయణ, కుప్పిలి భీమేశ్వరరావు, కె.రాంప్రసాద్, సోమంచి వినయభూషణరావు, పిళ్లా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం కావాలి

సీతమ్మధార, మే 7, (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇన్‌స్టిట్యూట్‌లోని అధ్యాపకుల కోసం ఐక్యూఏసి ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్‌పై సెమినార్‌ను బుధవారం నిర్వహించారు. థియరీ, లేబొరేటరీ కోర్సులు, కోర్సుల ఫలితాలు, ప్రోగ్రామ్ ఫలితాల సాధన గణన అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు అధ్యక్షత వహించిన బుల్లయ్య కళాశాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దీపక్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలన్నారు.ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జె.బాబు, ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.రాజేష్‌కుమార్ పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ కళాశాల నుంచి అధిక సంఖ్యలో అధ్యాపకులు పాల్గొన్నారు.

గొల్లలపాలెంలో ఉచిత వైద్య శిబిరం

డాబాగార్డెన్స్, మే 7 (ఆంధ్రజ్యోతి) : అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకుని అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గొల్లలపాలెం వద్ద బుధవారం ఉచిత వైద్య శిబిరం, అల్లూరి విజ్ఞాన కేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేపట్టారు. తొలుత సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు, తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవీకే ఇన్‌చార్జ్ జి. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్లాస్ పెయింటింగ్ శిక్షణ

మురళీనగర్, మే 7 (ఆంధ్రజ్యోతి) ; మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా నిర్వ హిస్తున్న గ్లాస్ పెయింటింగ్ ఉచిత శిక్షణ బుధవారంతో ముగిసింది. చివరి రోజు క్లబ్ అధ్యక్షుడు ఎస్. భానుప్రకాష్ అధ్యక్షతన క్లబ్ పూర్వపు ప్రెసిడెంట్ కేజీ కృష్ణారావు చేతుల మీదుగా బాలలకు బహుమతులు అందించారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాధవధార, మే 7 (ఆంధ్రజ్యోతి) ; ఎన్ఎస్‌టీఎల్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్ 2 ఈఈ బీకే నాయుడు తెలిపారు. గ్రీన్ ఫీడర్ పరిధిలోని పలు నివాసాలకు, 11కేవీ సీతన్న గార్డెన్స్ ఫీడర్ పరిధిలోని ఎంఎస్ఆర్ పార్క్ రోడ్, కళింగనగర్ జంక్షన్, తెన్నేటినగర్ ప్రాంతాలకు సరఫరా ఉండదన్నారు.


మాక్ డ్రిల్‌లో పాల్గొన్న బృందాలు


బెంచీల కింద రక్షణ పొందుతూ...

యుద్ధానికి సిద్ధమయ్యేలా మాక్ డ్రిల్

మహారాణిపేట, మే 7 (ఆంధ్రజ్యోతి) : పాత నగరం మాక్ డ్రిల్‌తో యుద్ధ భూమిలా మారింది. తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రంలో ఆయుధ కర్మాగారాలు, అనేక పరిశ్రమలతో పారిశ్రామిక నగరం కావడంతో విశాఖకు ప్రమాదం పొంచి ఉందని కేంద్రం హెచ్చరికలు జారీ చేయడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేసే విధంగా పలు మార్గదర్శకాలు సూచించింది. ఈమేరకు బుధవారం సాయంత్రం పాత నగరం పోర్టు ట్రస్టు పరిధిలో పౌర రక్షణ విభాగం ఆధ్వర్యంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖ, వైద్య విభాగం, సచివాలయ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధ సమయంలో జరిగే ప్రమాదాలను ఎలా నివారించాలి, ప్రజలను ఏవిధంగా కాపాడాలి అన్న సూచనలతో మాక్ డ్రిల్ కొనసాగింది. ముందుగా రాణీ గారి బొమ్మ ప్రాంతం వద్ద యుద్ధ సైరన్ మోగించారు.అక్కడ రెండు భవనాలపై బాంబు దాడికి గురైనట్టు ముందుగా పొగలు వ్యాపించాయి. వెంటనే మాస్కులు ధరించిన ఎన్‌డీఆర్ఎఫ్ ఎస్‌డీఆర్ఎఫ్ దళాలు అగ్నిమాపక దళ సిబ్బంది చేరుకున్నారు. నిచ్చెనలతో భవనంలోకి చేరుకుని ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించారు. అలాగే ప్రభుత్వ క్వీన్‌మేరీ బాలిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మాక్‌డ్రిల్‌లో శత్రు దేశం వేసిన బాంబు దాడుల్లో భవనం ధ్వంసమైనప్పుడు అందులో చిక్కుకున్న వారిని బృందాలు ఏవిధంగా కాపాడాయో చేసి, చూపించారు. మాక్‌డ్రిల్‌ను కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సీపీ శంఖబ్రాత బాగ్చి, ఐజీ రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.


డీఆర్ఎం కార్యాలయం ఆవరణలో ...

రైల్వే సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

విశాఖపట్నం : కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు శత్రువుల దాడి సమయంలో చేపట్టే చర్యల అనుకరణలతో తూర్పు కోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ సివిల్ డిఫెన్స్ వలంటీర్లు బుధవారం నిర్వహించిన మాక్ డ్రిల్ ఆకట్టుకుంది. డీఆర్ఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మాక్ డ్రిల్‌లో యుద్ధ సమయం, సంక్షోభం పరిస్థితుల్లో చేపట్టే సమగ్ర రిస్క్యూ ఆపరేషన్‌ను కళ్లకు కట్టినట్టు ప్రదర్శించి అబ్బురపరిచారు. పౌరుల రక్షణకు ఉపయోగించే వివిధ రెస్క్యూ మెలుకువలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న పౌరులను రక్షించే విధానంతోపాటు మంటలను నియంత్రించే పద్ధతిని అద్భుతంగా ప్రదర్శించారు. అలాగే దట్టమైన పొగతో నిండిపోయిన ప్రాం తంలో, కూలిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించి రక్షించే విధానం ఆకట్టుకుంది.

ఘనంగా వాసవీ మాత శోభాయాత్ర

మహారాణిపేట/సిరిపురం, మే 7 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా అమ్మవారి జయంతుత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాతసేవతో అమ్మవారిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. 102 మంది మహిళలతో సామూహిక కుంకుమార్చన జరిపారు. అలాగే అమ్మవారికి 102 రకాల పిండి వంటలు నైవేద్యంగా సమర్పించారు మధ్యాహ్నం ఆలయ ఆవరణలో ఐదు వేల మందికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు.సాయంత్రం ఆర్యవైశ్య సంఘాలు, వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మహారాణిపేటలోని అంబికాబాగ్ ఆలయం నుంచి కన్యాకాపరమేశ్వరి ఆలయం వరకు తప్పెటగుళ్లు, కేరళా వాయిద్యాల నడుమ శోభాయాత్ర నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్, కంకటాల మల్లిక్, పైడా కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

డాబాగార్డెన్స్ : వాసవీ మాత జయంతుత్సవాన్ని శ్రీవాసవాంబిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ ఆచరించి అనంతరం 108 మంది మహిళలు సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు.

డైట్ లెక్చరర్లుగా ఉపాధ్యాయులు

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విద్య, శిక్షణ సంస్థ కేంద్రాల (డైట్...డిస్ట్రిక్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్)లో అధ్యాపకులుగా మూడేళ్లపాటు డిప్యూటేషన్‌పై పనిచేయడానికి ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీ టీచర్లు నియమితులయ్యారు. గత నెలలో రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించిన విద్యా శాఖ...తాజాగా జిల్లాల వారీగా ఎంపికైన వారి జాబితా విడుదల చేసింది. భీమునిపట్నం డైట్‌లో పనిచేయడానికి ఉమ్మడి విశాఖ జిల్లాలో 13 మందిని ఎంపిక చేశారు. సైకాలజీ లెక్చరర్‌గా నక్కపల్లి జడ్పీ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కె.శాంతి, ఫిలాసఫీ, సోషియాలజీకి చీడికాడ మండలం అప్పలరాజుపురం జడ్పీ పాఠశాల స్కూలు అసిస్టెంట్ పి.శ్రీనివాస్, ఆనందపురం మండలం బోయపాలెం జడ్పీ పాఠశాల స్కూలు అసిస్టెంట్ ఎం.వెంకటరమణ, ఇంగ్లీష్ సబ్జెక్టుకు అనకాపల్లి మండలం కూండ్రం జడ్పీ పాఠశాల స్కూలు అసిస్టెంట్ ఎం.అబ్దుల్ ఆషా, గొలుగొండ మండలం గుండుపాలెం జడ్పీ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కె.జనార్దనరావును నియమించారు. గణితానికి సీనియర్ లెక్చరర్‌గా కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఎస్.ఉదయశేఖర్, లెక్చరర్లుగా పెదగంట్యాడ మండలం నడుపూరు జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సీహెచ్ శ్రీధర్, కోటవురట్ల మండలం పాములవాక జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ వి.వసుంధర, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌కు కోటవురట్ల మండలం వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అల్లాఉద్దీన్, బయాలజీ/ఫిజిక్స్ లెక్చరర్‌గా కోటవురట్ల బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఎం.ఆనందరాజు ఎంపికయ్యారు.

సైన్స్ విభాగంలో సీనియర్ లెక్చరర్‌గా కశింకోట మండలం నర్సింగబిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.సునీత, బోటనీ/జువాలజీ లెక్చరర్‌గా ఆనందపురం జడ్పీ ఉన్నత పాఠశాల స్కూలు అసిస్టెంట్ ఆర్.శుభలక్ష్మి, ఫిజిక్స్ కెమిస్ట్రీ లెక్చరర్‌గా నగరంలోని చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సీహెచ్ స్వామిని ఎంపిక చేశారు. డైట్‌కు ఎంపికైన హెచ్ఎం/స్కూలు అసిస్టెంట్లు ఆయా పాఠశాలల్లో రిలీవ్ కావాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది.

బచేలి, కిరండోల్ సెక్షన్‌లో డీఆర్ఎం తనిఖీలు

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు డివిజన్ పరిధిలోని బచేలి, కిరండోల్ సెక్షన్‌లో డీఆర్ఎం లలిత్ బొహ్రా బుధవారం పర్యటించి తనిఖీలు చేశారు. విండో ట్రైలింగ్ ద్వారా ఈ సెక్షన్‌లో జరుగుతున్న డబ్లింగ్ లైను నిర్మాణ పనులు, భద్ర తా చర్యలు, సైడింగ్స్ ట్రాక్‌లు, వంతెనలు, పాయింట్లు, క్రాసింగ్‌లు తనిఖీ చేశారు. అనంతరం ఎన్ఎండీసీలో పర్యటించి వ్యాగన్ డిశ్చార్జ్ సిలో వ్యవస్థను పరిశీలించారు. అలాగే ఎన్ఎండీసీ అధికారులతో సమావేశమై రేక్ లోడింగ్ సామర్థ్యంతో పాటు ట్రాఫిక్ కదలికలను పెంచడం, రవాణా లోడింగ్ మెరుగుపరిచే వ్యూహాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ గౌరి శంకరరావుతోపాటు బ్రాంచి అధికారులు పాల్గొన్నారు.

ఆమె ఎవరు?

... 5వ పేజీ తరువాయి

మహిళా అధికారిణి గతంలో నగరంలో పనిచేసినప్పుడు నోట్ల మార్పిడి కేసులో కానిస్టేబుల్ ద్వారా భారీగా డబ్బులు గుంజారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు ఆమెపై కేసు నమోదుచేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొన్నాళ్లపాటు సస్పెన్షన్‌లో ఉన్న ఆమె ప్రస్తుతం గుంటూరు జిల్లాలో పనిచేస్తున్నట్టు సమాచారం. నకిలీ ఏసీబీ అధికారితో కలిసి ఆమె ఏమైనా మోసాలకు పాల్పడ్డారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నట్టు తెలిసింది.

సొసైటీ ఉద్యోగులకు పీఆర్‌సీనా!?

... 5వ పేజీ తరువాయి

ఒకరు కలిసి ఇదంతా ప్లాన్ చేశారని, దీనికి కూటమి నాయకులు సహకరిస్తున్నారని తెలిసింది. విజయవాడ నుంచి మౌఖికంగా చెప్పినందున పీఆర్‌సీ ఇచ్చామని కార్పొరేట్ కార్యాలయం నమ్మబలుకుతోంది. దీనిపై సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి, జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వానికే లేఖ రాయాలని స్థానిక సంఘాలు సమాయత్తమవుతున్నాయి.

యుద్ధ వాతావరణం

... 5వ పేజీ తరువాయి

తీసుకువచ్చారు. అక్కడే తాత్కాలిక వైద్య శిబిరం ఏర్పాటుచేసి ప్రాథమిక చికిత్స కూడా అందించారు. క్వీన్ మేరీ పాఠశాలపై దాడి జరిగిందని సైరన్ ద్వారా హెచ్చరించి, ఆ సమయంలో సిబ్బంది, విద్యార్థులంతా ప్రాణాలు కాపాడుకోవడానికి బెంచీల కింద దాక్కోవాలని సూచించారు. సిబ్బంది, పిల్లలంతా ఆ విధంగానే చేసి, ఒకరికి మరొకరు సాయం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చి దగ్గరుండి పర్యవేక్షించారు. దొండపర్తిలోని వాల్తేరు రైల్వే డీఆర్ఎం కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు మాక్ డ్రిల్ నిర్వహించాయి. అలాగే విశాఖపట్నం పోర్టులో కూడా అక్కడి సిబ్బంది ఈ కార్యక్రమం చేపట్టారు.

నకిలీ ఏసీబీ అధికారి అరెస్టు

... 5వ పేజీ తరువాయి

విచారణ చేయనున్నట్టు పోలీసులు తెలిపారు.

సుధాకర్‌కు టీడీపీ నేతలతో పరిచయాలు...

సుధాకర్‌కు టీడీపీ నేతలతో పరిచయాలు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. జీవీఎంసీ పదో వార్డు టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధిగా పేర్కొంటూ ఆ పార్టీ నేతలతో దిగిన ఫొటోలు అతని ఫోన్‌లో ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. అతని ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పీఎం పాలెం పోలీసులకు అప్పగించారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయంలో సుధాకర్ తరచూ కనిపిస్తుంటారని పోలీసులు సైతం చెబుతుండడం విశేషం.

మహిళా ఖాకీ దందా

... 5వ పేజీ తరువాయి

చెప్పినట్టు చేయాల్సిందేనని, కాదని ఎంత తాపత్రయపడినాసరే ఆమె చెప్పినట్టే జరుగుతుందని, కాబట్టి భర్తతో విడాకులు తీసుకోవాలని ఒత్తిడి చేశారు. ఈ కేసులో బాధితురాలి భర్త నుంచి సదరు మహిళా అధికారిణికి డబ్బులు అందాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో బాధితురాలు మంగళవారం రాత్రి నేరుగా సీపీ శంఖబ్రతబాగ్చికి ఫోన్ చేసి తన పరిస్థితితోపాటు మహిళా పోలీస్ అధికారిణి తరఫున ప్రైవేటు వ్యక్తి ఫోన్ చేసి విడాకులు తీసుకోవాలని ఒత్తిడి చేశారని ఫిర్యాదు చేశారు. సీపీ వెంటనే నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ అప్పలరాజుకు ఫోన్ చేసి ఆ కేసును వేరొక అధికారికి అప్పగించడంతోపాటు బాధితురాలికి ఫోన్ చేసి మహిళా పోలీస్ తరఫున మాట్లాడుతున్నానని చెప్పిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే మహిళా పోలీస్ అధికారిపై ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీనిపై సీపీ శంఖబ్రతబాగ్చి వివరణ కోరగా తనకు ఒక మహిళ ఫోన్ చేసి, మహిళా పోలీస్ స్టేషన్‌లోని అధికారిపై ఫిర్యాదుచేయడం వాస్తవమేనని, ప్రైవేటు వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఆదేశించామన్నారు. బాధితురాలు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.

కొత్తగా బియ్యం కార్డులు

... 5వ పేజీ తరువాయి

ఉద్యోగులు చెబుతున్నారు. జిల్లాలో గడచిన రెండున్నరేళ్లలో బియ్యం కార్డు కోసం సుమారు రెండు వేల మంది వరకూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గతంలో స్పందన)లోనే ఎక్కువగా వస్తుంటాయి. జిల్లాలో ప్రస్తుతం 5.29 లక్షల బియ్యం కార్డులు ఉండగా, వాటిలో 15,91,448 మంది సభ్యులు (యూనిట్లు) ఉన్నారు. వారికి ప్రతి నెల రమారమి ఎనిమిది వేల టన్నుల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇదిలావుండగా రేషన్ కార్డుల్లో మార్పులకు కూడా ప్రభుత్వం అవకాశం వచ్చింది. ఉదాహరణకు ఒక ఇంట్లో యజమాని తన కుమారుడికి వివాహం చేసిన తరువాత కోడలి పేరును కార్డులో చేర్చాలి. అలాగే కుమార్తె పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్లిపోతే కార్డు నుంచి పేరు తొలగించాలి. ఇంకా కొడుకు, కోడలు కొత్తకాపురం పెట్టుకుంటే వారికి వేరుగా కార్డు కావాలి. ఇటువంటి వారంతా మార్పు కోసం చాలాకాలం నుంచి ఎదురుచూస్తున్నారు. కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లై అత్తవారింటికి వెళ్లినా ఆమె ఆధార్ నంబరు అనుసంధానం చేసి ఉండడంతో కార్డు రద్దు అయినట్టు గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదులు వచ్చాయి. తాజా నిర్ణయం మేరకు కొన్ని కార్డులు పునరుద్ధరణకు అవకాశం ఉంది. నగరానికి అనేక ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చే వారంతా కొత్తకార్డుకు దరఖాస్తు చేసుకుంటారని, దీంతో నగరంలో కార్డుల సంఖ్య పెరుగుతుందని పౌర సరఫరాల అధికారులు అంచనా వేస్తున్నారు.

సమ్మెను విజయవంతం చేయండి : కార్మిక సంఘాలు

మహారాణిపేట, మే 7 (ఆంధ్రజ్యోతి) : లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 నిర్వహించే సమ్మెను ప్రజలు విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. బుధవారం జగదాంబ కూడలిలో ఉన్న సీఐటీయూ భవనంలో అఖిల పక్ష కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులను నాశనం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. సమ్మెలో భాగంగా 16, 17వ తేదీల్లో బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని, 20న డీఆర్ఎం ఆఫీస్ నుంచి భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఆర్‌కేఎస్‌వీ కుమార్, నాగభూషణం, ఎం. మన్మథరావు, ఎస్. కనకరావు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికత వినియోగంతో పనిభారం తగ్గించుకోండి

- కేంద్ర కారాగారం సిబ్బందికి రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ అంజన్ కుమార్ సూచన
- ఖైదీల సమస్యల పరిష్కారానికి చర్యలు
- కారాగారంలో అన్ని బ్లాకుల పరిశీలన, ఖైదీలతో మాటామంతీ


ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర జైళ్ళశాఖ డీజీ అంజన్‌కుమార్


జైలులో వివిధ బ్లాక్‌లు పరిశీలిస్తున్న డీజీ

ఆరిలోవ, మే7 (ఆంధ్రజ్యోతి) : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా కేంద్ర కారాగారంలో గల గార్డినింగ్ ఉద్యోగులు పని భారం తగ్గించుకోవాలని రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ అంజన్ కుమార్ జైళ్ళశాఖ సిబ్బందిని సూచించారు. ఆయన బుధవారం విశాఖ కేంద్రకారాగారంలో అన్ని బ్లాకులను సందర్శించారు. తొలుత ఆయన సూపరింటెండెంట్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. విధివిధానాలను గురించి జైలు సూపరింటెండెంట్ మహేష్‌బాబును, ఇతర సిబ్బందిని అడి గి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట గల వివిధ వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. సాగు చేస్తున్న పంటల గురించి ఓపెన్ ఖైదీలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం జైలులో ఖైదీలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొందరితో మాట్లాడి ఎన్ని సంవత్సరాల నుంచి శిక్ష అనుభవిస్తున్నారు. ఏం నేరం చేశారు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జైలులో సదుపాయాలు, శిక్షణ గురించి ఆరా తీశారు. ఉపాధి శిక్షణ పొందడం వల్ల జైలు నుంచి విడుదలైన తర్వాత సమాజంలో చక్కగా బతకడానికి అవకాశం ఉంటుందని సూచించారు. కొందరు ఖైదీలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించాలని జైలు అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన జైలులో గల అన్ని బ్లాకులను సందర్శించారు. ఫ్యాక్టరీలో చేపడుతున్న పనులు పరిశీలించారు. ఆస్పత్రి పరిశీలించి అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అక్కడ ఉన్న ఖైదీలతో మాట్లాడారు.

అంతకుముందు జైలు అధికారులతో సమావేశమైన ఆయన ప్రభుత్వం ఇప్పుడు వాట్సాప్ గవర్నెన్స్, ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేస్తుందని, వీటిని అనుసరించడం ద్వారా సిబ్బంది పని భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ముఖ్యంగ వాట్సాప్ గవర్నెన్స్ సమాచారం పొందడం, పంపడం వంటివి వేగవంతంగా, సులభంగా చేయవచ్చన్నారు. జైలులో నిఘా వ్యవస్థ పటిష్టతకు త్వరలో చర్యలు తీసుకుంటున్నట్టు డీజీ వెల్లడించారు.

అనంతర డీజీ జైలులో ములాఖత్‌లు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. జైలు ఏఐ అమలులోకి వస్తే దూరంలో ఉన్న ఖైదీలు తమ కుటుంబ సభ్యులతో వీడియోలోమాట్లాడుకునే సౌలభ్యం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జైళ్ళ శాఖ ఉపశాఖాధికారి కిరణ్, కోస్తాంధ్ర పర్యవేక్షణాధికారి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ సన్నద్ధతపై ఎన్‌డీఆర్‌ఎఫ్ మాక్‌డ్రిల్


యుద్ధ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్న కమాండింగ్ అధికారి తాపస్ మండల్

వెంకోజీపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : పాక్‌తో యుద్ధం జరిగితే ప్రజలు భయాందోళన చెందకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయమై బుధవారం ఏయూలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధం జరిగేటప్పుడు ప్రజలను ఏ విధంగా రక్షించాలి, ప్రజల్లో యుద్ధంపై అవగాహన తేవడం కోసం ఈ మాక్‌డ్రిల్‌ను నిర్వహించినట్టు కమాండింగ్ అధికారి తాపస్ మండల్ పేర్కొన్నారు. యుద్ధ సమయంలో ప్రజలకు ఎటువంటి సహాయం అందించాలి, ప్రాథమిక చికిత్సను కల్పించడం వంటి అవగాహన కార్యక్రమం ఎన్‌సీసీ కెడెట్‌లకు అవగాహన కల్పించామన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లతో ఈ మాక్‌డ్రిల్‌ను నిర్వహించడంతో పాటు సహాయ సహకారాలపై క్యాడెట్లకు సూచనలు కూడా చేశామన్నారు. విశాఖ ప్రాంతంలో కోస్టల్ ఏరియా అధికంగా ఉందని, 1971లో జరిగిన దాడిలో తూర్పు నావికదళం సమర్థవంతంగా అడ్డుకుందని, అలాగే ప్రస్తుతం కూడా అడ్డుకుంటామని చెప్పారు. సింధూర ఆపరేషన్ ద్వారా పాకిస్తాన్‌కుగట్టి జవాబు ఇచ్చామన్నారు. ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా చూడాలనే కేంద్రం సూచనలతో ఈ మాక్‌డ్రిల్ నిర్వహించామన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు నిర్వహించాలనేది ముఖ్య ఉదేశమన్నారు. విశాఖపట్నం కేటగిరి-2 ప్రమాదంలో ఉందని, ముంబై తరువాత విశాఖలో మేజర్ సంస్థలు ఉన్నాయని, హెచ్‌పీసీఎల్, హార్బర్ వంటి పెద్ద పెద్ద కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయని, దేశవ్యాప్తంగా 15 రోజులు సరిపడే పెట్రోలు నిల్వ చేసే సంస్థ విశాఖలో ఉందని, వీటన్నింటిని రక్షణ ఇవ్వాలంటే తూర్పు నావిక దళం ఉందన్నారు. కాబట్టి తెలుగు రాష్ట్రాల ప్రజలను రక్షించేందుకు ఈ ప్రత్యేక మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో రెండు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఉన్నాయని, 15 నిమిషాల్లో మేం సిద్ధం కాగలమన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, మే 7 (ఆంధ్రజ్యోతి) : విమ్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు జోన్-3 (ఆపరేషన్స్) ఈఈ పోలాకి శ్రీని వాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ కాలనీ ఫీడర్ నిర్వహణ పనులు చేపడుతుండడంతో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విశాలాక్షినగర్, రెవెన్యూ కాలనీ, కైలాసగిరి, షిర్డీ సాయి వెటర్నరీ కాలనీ, చలపతి నగర్ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉగ్రవాదులపై దాడి సరైన చర్య

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు

సీతమ్మధార, మే 7, (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో భారత సైనిక దళాలు మంగళవారం అర్ధరాత్రి దాటాక ఆపరేషన్ సింధూర్ పేరిట పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్ర స్థావరాలను మట్టుబెట్టడం సరైన చర్య అని వైసీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కెకె రాజు పేర్కొన్నారు. భారత సైనిక దళాలు సాధించిన ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై సైనిక దాడి అనివార్యమని దేశ సౌర్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి మన పౌరులను రక్షించుకోవడం ముఖ్యమన్నారు. కశ్మీర్‌లోని పహలామ్‌లో ఉన్న బైసరన్ వ్యాలీకి పర్యాటకులుగా వెళ్లిన అమాయక పౌరులపై ఉగ్రవాదులు దాడి చేయడం అమానుషమన్నారు. దేశం యావత్తు భారత సైనిక బలగాలకు అండగా ఉండాలని కెకె రాజు కోరారు. ఈ చర్యతో భారత్ సత్తా మరోసాని స్పష్టమైందని కేకే రాజు పేర్కొన్నారు.

సినిమా గైడ్

- **హిట్** : జగదాంబ, సంగం, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **రెట్రో** : మెలోడి, శరత్, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి)
- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి** : సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2** : శ్రీలీలామహల్, సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **కోర్ట్** : వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 13, వంకాయలు (తెలుపు) 30, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 22, పచ్చిమిర్చి 20, కాకరకాయలు 34, బీరకాయలు 36, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 28, క్యాబేజి 15, క్యారెట్ 28 దొండకాయలు 22, బంగాళదుంపలు 20, అరటికాయ (పె)9, మునక్కాడలు (కిలో) 48, అల్లం (పాతది)44, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 100, బద్దచిక్కుడు 46, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 74, కీరదోస 34, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 28 చిలగడదుంపలు 36, కంద 80, దేముడు చిక్కుడు 44, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడి కాయ 30, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	505
విజయనగరం	509
శ్రీకాకుళం	509

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	130
లైవ్ ధర	150
విత్ స్కిన్	270
స్కిన్‌లెస్	280

మేయర్‌ను కలిసిన బీసీ సంఘం నాయకులు


మేయర్ పీలా శ్రీనివాసరావును కలిసిన బీసీ నాయకులు

వెంకోజీపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస రావును జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో మాజీ శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు ఆధ్వర్యంలో పలువురు బీసీ సంఘం నాయకులు, ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం తరఫున బీసీ కులాలకు సంబంధించిన ప్రతినిధులు వినతిపత్రాలను మాజీ ఎమ్మెల్సీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆధ్వర్యంలో మేయర్‌కు అందించారు. ఈ సందర్భంగా వెనుకబడిన కులాల్లో ఉన్న వారికి జీవీఎంసీ తరఫున అందాల్సిన ఆర్థిక, సంక్షేమ పథకాలను సకాలంలో అందించాలని కోరారు. సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వెనుకబడిన కులాల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, వారి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అలాగే జీవీఎంసీ తరఫున బీసీ సంక్షేమానికి సంబంధించి ఆర్థికపరమైన ప్రయోజనాలు, సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడం జరుగుతందని సంఘ నేతలకు మేయర్ హామీ ఇచ్చారు.

పార్కులో క్రీడా సామగ్రి తొలగింపు

- కళావేదిక తొలగింపును అడ్డుకున్న కాలనీ వాసులు
- కార్పొరేటర్ ఆదేశాలతోనే ఇలా చేశామంటూ చెప్పిన టౌన్ ప్లానింగ్ అధికారులు
- కార్పొరేటర్, అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం


పార్కులో పెకిలించి పడేసిన క్రీడా సామగ్రి




కళావేదిక కూల్చివేతకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు

మద్దిలపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన జీవీఎంసీ అధికారులే ప్రభుత్వ ఆస్తులుధ్వంసం చేశారు. పిఠాపురం కాలనీ జీవీఎంసీ పార్కులో అడ్డగోలుగా క్రీడా పరికరాలను తొలగించారు. స్థానిక కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆదేశాలతో బుధవారం మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో ఎక్స్‌కవేటర్లతో పార్కుపై విరుచుకుపడ్డారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలను పెకిలించి పడేశారు. ఆ శబ్దాలకు కాలనీ వాసులు తేరుకుని వచ్చేలోపే ఆట పరికరాలన్నీ నేలమట్టం చేసేశారు. అనంతరం పార్కులోని కళావేదిక కూల్చడానికి వెళుతుండగా, కొందరు కాలనీ వాసులు కళావేదికకు అడ్డంగా నిల్చున్నారు. తమను దాటుకుని వెళ్లి కూల్చాలని భీష్మించుకు కూర్చున్నారు. టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ టీవీఎస్ నారాయణ, సచివాలయ కార్యదర్శి జ్యోతితో వారంతా వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేంటని ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు టౌన్‌ప్లానింగ్ అధికారులు బదులిస్తూ పార్కులో ఉన్న వస్తువులన్నీ తొలగించాలని కార్పొరేటర్ మూర్తి చెప్పారని, ఆయనతో మాట్లాడుకోవాలని సమాధానమిచ్చారు.

దీంతో ఆగ్రహానికి గురైన కాలనీ వాసులు 'కార్పొరేటర్‌కు పెళ్లి, పిల్లలు లేరు.. ఆయన అలానే చెబుతారు మాకు పిల్లలున్నారు వారంతా ఇక్కడే ఆటాలాడుతుంటారు' అంటూ ఘాటుగా సమాధానమిచ్చారు. ఇక్కడ పార్కు 35 ఏళ్ల నుంచి ఉందని, ఎన్నడూ ఇలాంటి విధ్వంసాలు చూసి ఎగురమన్నారు. పీతల మూర్తియాదవ్ కార్పొరేటర్ అయినప్పటి నుంచి వార్డులో కూల్చివేతలు ప్రారంభమయ్యాయని ధ్వజమెత్తారు. పార్కులో ఆట వస్తువులు ఏర్పాటు, కళావేదిక నిర్మాణం జీవీఎంసీ చేపట్టిందని గుర్తు చేశారు. జీవీఎంసీ ఆస్తులను జీవీఎంసీ ధ్వంసం చేయడమేంటని విమర్శించారు.

టౌన్‌ప్లానింగ్ అధికారులు కార్పొరేటర్‌కు తొత్తులుగా పని చేస్తూ ప్రజా ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం 22వ వార్డుపై దృష్టి సారించి కార్పొరేటర్ మూర్తియాదవ్ నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరారు.

వైభవంగా పోలమాంబ కలశాల ఊరేగింపు


కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

మద్దిలపాలెం, మే7 (ఆంధ్రజ్యోతి) : శివాజీపాలెంలో పోలమాంబ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన కలశ బిందెల ఊరెగింపు వైభవంగా సాగింది. సుమారు 200 మంది మహిళలు కలశాలను తలపై పెట్టుకుని గ్రామోత్సవాల్లో పాల్గొన్నారు. ఊరెగింపు పూర్తి చేసి కలశ బిందెల నీటితో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సాయంత్రం కృష్ణుడు ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. శ్రీకృష్ణ సేవా సంఘం అధ్యక్షుడు దువ్వి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బుద్ధల కృష్ణ, కోశాధికారి దువ్వి వెంకటస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి చెల్లిబోయిన సునీల్‌కుమార్, కార్యదర్శులు మువ్వల మౌళి, ఎం.హరిప్రసాద్, సాంబశివరావు, ఒమ్మి అప్పారావులు ఉత్సవాలను పర్యవేక్షించారు.

సింహగిరి దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు వైసీపీ ఆర్థిక సహాయం


వెంకటరత్నం భర్త కనకరావుకు నగదును అందజేస్తున్న కేకే రాజు, వైసీపీ నేతలు

వెంకోజీపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం చందనోత్సవం రోజున జరిగిన దుర్ఘటనలో మరణించిన 15వ వార్డుకు చెందిన పైలా వెంకటరత్నం, గుజ్జరి మహాలక్ష్మి కుటుంబీకులకు వైసీపీ ఆర్థిక సహాయం కింద ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున అందజేశారు. బుధవారం పాత వెంకోజీపాలెంలోని ఉమానగర్‌లో మృతుల కుటుంబీకులకు పార్టీ నగర అధ్యక్షుడు కె.కె.రాజు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ తూర్పు నియోజకవర్గం పరిశీలకులు మొల్లి అప్పారావు, 15వ వార్డు పార్టీ ఇన్‌చార్జి నడింపల్లి కృష్ణంరాజు, గొలగాని త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

'సింధూర్'తో భారత్ సత్తా మరోసారి రుజువైంది

మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్


ఆశీల్‌మెట్టలో టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేస్తున్న వాసుపల్లి తదితరులు

సిరిపురం, మే 7 (ఆంధ్రజ్యోతి) : పాకిస్తాన్‌ను నామరూపాలు లేకుండా చేయగలిగే సత్తా భారతదేశానికి ఉందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పేర్కొన్నారు. భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై బుధవారం ఆశీలమెట్టలో ఆయన ఆధ్వర్యంలో పలువురు యువకులు టపాసులు కాల్చి 'జైభారత్..' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌తో భారతదేశ గౌరవం, సార్వభౌమత్వం మరోసారి చాటి చెప్పేలా అయిందన్నారు. భారత్‌పై దాడి చేస్తే పాకిస్తాన్ కేవలం వారం రోజుల్లోగా మూడు ముక్కలైపోతుందన్నారు. దేశ రక్షణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న కట్టుదిట్టమైన నిర్ణయాలు అభినందనీయమన్నారు.

మేయర్‌తో ద ఒలింపిక్ సంఘం భేటీ

విశాఖపట్నం, స్పోర్ట్సు, మే7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ మేయరుగా ఎన్నికైన పీలా శ్రీనివాస రావును ద ఒలింపిక్ సంఘం ప్రతినిధులు బుధవారం కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జీవీఎంసీ నిర్వహించే వేసవి క్రీడా శిబిరాల నిర్వహణపైద ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ పలు వివరాలతో కూడిన వినతిపత్రాన్ని మేయరుకు అందజేశారు. ఈ ఏడాది నిర్వహించే శిక్షణా శిబిరాల్లో అన్ని క్రీడాంశాలకు సమ ప్రాధాన్యం కల్పించి, వర్ధమాన ఔత్సాహిక చిన్నారి క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. దీనిపై మేయర్ స్పందిస్తూ జీవీఎంసీ స్కూళ్ల నుంచి అంతర్జాతీయ, జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దే విధంగా క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి ఎం.నారాయణరావు, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మధ్య కొట్లాట : ఒకరికి గాయాలు

- పోలీసులకు ఫిర్యాదు

ఎంవీపీ కాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఓ ప్రైవేటు కళాశాలలో గురువారం విద్యార్థుల మధ్య జరిగిన గలాటా పోలీసుల వరకూ వెళ్లింది. బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిపై అదే కళాశాలలో చదువుతున్న మరో విద్యార్థి దాడికి పాల్పడ్డాడు. విద్యార్థి తలపై రాడ్డు, ఇటుకతో కొట్టినట్టు బాధిత విద్యార్థి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు బాధిత విద్యార్థిని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ప్రాథమిక విచారణ చేపట్టారు. కళాశాలలో ఇతర విద్యార్థుల నుంచి వివరాలు సేకరించడం, సీసీ ఫుటేజీ వంటివి పరిశీలిస్తున్నారు. గత కొంత కాలంగా ఈ ఇద్దరి విద్యార్థుల మధ్య ఘర్షణ జరుగుతున్నట్టు సమాచారం. గొడవ జరుగుతున్నా కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడంతో పోలీసులు యాజమాన్య తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

అల్లూరికి నివాళి

వెంకోజీపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని ఏయూ న్యాయ కళాశాల పక్కనే ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఏయూ ఉపకులపతి జీపీ రాజశేఖర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి, ప్రజలలో స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించి బ్రిటీష్ వారిపై పోరాటాన్ని చేసిన స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి జీవితం యువతకు ఎంతోస్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెక్టార్ఎన్.కిషోర్‌బాబు, రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయ రావు, ప్రిన్సిపాల్ ఆచార్య కె.సీతామాణిక్యం, డి.నగరాజకుమారి పాల్గొన్నారు.

'సింధూర్'కు సంఘీభావం

- జన జాగరణ సమితి ఆధ్వర్యంలో సైనికులకు సలామ్



విక్టరీ స్తూపం వద్ద జాతీయ పతాకాలు చేబూని సంఘీభావం తెలుపుతున్న జన జాగరణ సమితి ప్రతినిధులు

బీచ్ రోడ్డు, మే 7 (ఆంధ్రజ్యోతి) : పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన నేపథ్యంలో బుధవారం జన జాగరణ సమితి ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ వద్ద జాతీయ జెండాలతో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ ఎస్ఎల్ఎన్ వాసు మాట్లాడుతూ భారత సైనికులు పాకిస్థాన్‌పై విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు అన్యాయంగా భారతీయులపై దాడి చేయడం దుర్మార్గ చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ఆపరేషన్ సింధూర్‌తో భారత్ గట్టి సమాధానం చెప్పిందని, భారత్ నిర్వహించిన ఈ ఆపరేషన్‌ను ఉగ్రవాదులపై దాడిగా అంతా భావిస్తున్నారన్నారు. ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టేలా భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందని చెప్పారు. అనంతరం 'జీతేగా.. ఇండియన్ ఆర్మీ జీతేగా...', "భారత్ మాతాకి జై" అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జన జాగరణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు

- 20 రోజులకు రూ.13,50,693 ఆదాయం


హుండీ ఆదాయం లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో శిరీష

సిరిపురం, మే 7 (ఆంధ్రజ్యోతి) : శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. గడిచిన 20 రోజులకు రూ.13,50,693 నగదు లభించినట్టు ఆలయ ఈవో కె.శిరీష, ఫ్యామిలీ ఫౌండర్ మెంబర్ టి.ఆర్.చోళన్ తెలిపారు. దేవాలయ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన హుండీ లెక్కింపులో వెండి 0-192 గ్రాముల 700 మిల్లీగ్రాములు, యుఎస్‌ఏ డాలర్లు 19, శ్రీలంక కరెన్సీ 300 వచ్చినట్టు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో శ్రీవెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, దేవదాయ, ధర్మాదాయ శాఖ తనిఖీదారులుగా కె.గాయత్రి, దేవాలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, డి.ఎస్.ప్రసాద్, బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

నిర్మాణ పనులను నెలాఖరులోగా పూర్తిచేయాలి

- అధికారులకు వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్ ఆదేశం


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ కేఎస్ విశ్వనాథన్

సిరిపురం, మే 7 (ఆంధ్రజ్యోతి) : వీఎంఆర్డీఏ చేపడుతున్న పలు ప్రాజెక్టు పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని వీఎంఆర్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఎన్ఏడీ జంక్షన్‌లో వీఎంఆర్డీఏ సంస్థ ఎన్ఏడీ ఫ్లైఓవర్‌లో భాగంగా నిర్మిస్తున్న రైల్ ఓవర్ బ్రిడ్జి పనుల పురోగతిని పరిశలించారు. ఆర్వోబీ కంపోజిట్ స్టీల్ గెడ్డర్స్‌ను అతి జాగ్రత్తగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఇంజనీర్లు బలరామరాజు, మధుసూదన్, విశ్వనాథ్, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలు కళకళ

» రైల్వే వేసవి క్రీడా శిబిరాల్లో ఉత్సాహంగా చిన్నారులు » ఉదయం, సాయంత్రం వేళ శిక్షణ కేంద్రాలకు బాలలు » ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు

విశాఖపట్నం, స్పోర్ట్సు, మే 7 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బొహ్రా ఆలోచనల మేరకు చిన్నారులలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి అంతర్జాతీయ స్థాయిలో రాణించే స్థాయికి తీర్చిదిద్దడమే ప్రాథమిక లక్ష్యంగా వాల్తేరు రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న వార్షిక వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో జరుగుతున్న శిబిరాల్లో వర్ధమాన ఔత్సాహికులు క్రీడా మెళకువల అభ్యసిస్తూ ఉత్సాహంగా సాధన చేస్తున్నారు. ఐదు నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు దాదాపు 40 రోజుల పాటు సాగే ఈ శిబిరాల్లో కేవలం రైల్వే ఉద్యోగుల పిల్లలకే కాకుండా ఇతరులకు కూడా ప్రవేశం కల్పించడంతో రైల్వే క్రీడా



ఫుట్‌బాల్ శిక్షణలో బాలురు



స్విమ్మింగ్ శిక్షణ పొందుతున్న చిన్నారులు

ప్రాంగణాలు కళకళలాడుతున్నాయి. రైల్వే ఫుట్‌బాల్ అథ్లెటిక్స్ గ్రౌండ్‌లో ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో శిక్షణ జరుగుతుండగా.... రైల్వే ఇండోర్ స్పోర్ట్సు ఎన్‌క్లేవ్‌లో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ క్రీడాంశాలలో శిక్షణా శిబిరాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. అలాగే వాల్తేరు రైల్వే ప్రధాన క్రీడా సముదాయం ప్రాంగణాల్లో వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, స్కేటింగ్, లాన్ టెన్నిస్ వంటి క్రీడాంశాలలో మెలుకువల శిక్షణ జరుగుతోంది.

కాగా, వాల్తేరు రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జ్యోత్స్న బొహ్రా మార్గదర్శకంలో జరుగుతున్న యోగా శిబిరంలో చిన్నారులు చురుగ్గా పాల్గొని మానసిక, శారీరక పటిష్ఠతను పెంపొందించే ఆసనాలను అభ్యసిస్తున్నారు. అథ్లెటిక్స్, బాక్సింగ్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ వంటి వివిధ క్రీడాంశాలలో రైల్వే సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లు శిక్షణ ఇస్తూ చిన్నారులను క్రీడాకారులుగా తీర్చుదిద్దుతున్నారు. అయితే స్విమ్మింగ్, క్రికెట్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడాంశాల కోచింగ్ శిబిరాలకు చిన్నారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కొన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం నుంచి వేసవి సెలవులు రావడంతో క్రీడా శిక్షణా శిబిరాలలో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో రైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ ప్రతినిధులు చిన్నారులను ప్రోత్సహిస్తున్నారు.



క్రీడా నైపుణ్య సాధనలో బాలలు బిజీబిజీ..

ముగిసిన ఇంటర్ హోటల్స్ క్రికెట్ టోర్నీ

విశాఖపట్నం, స్పోర్ట్సు, మే 7 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఇంటర్ హోటల్స్ క్రికెట్ టోర్నీలో పామ్ బీచ్ చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకోగా, నోవాటెల్ భీమిలి రిసార్ట్స్ రన్నరప్‌గా నిలిచింది. బుధవారంజరిగిన ఫైనల్స్‌లో పామ్ బీచ్ 41 పరుగుల తేడాతో నోవాటెల్ భీమిలి రిసార్ట్సుపై విజయం సాధించింది. తొలుత బ్యాటిం గ్ చేసిన పామ్ బీచ్ నిర్ణీత 16 ఓవర్లలో ఏడు వికెట్లకు 126 పరుగులు చేయగా, లక్ష్య చేదనలో నోవాటెల్ భీమిలి రిసార్ట్స్ నిర్ణీత 16 ఓవర్లకు తొమ్మిది వికెట్లు నష్టపోయి 85 పరుగులు మాత్రమే చేసి ఓటమి చెందింది. టోర్నీ ముగింపు కార్యక్రమానికి హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ పవన్ కార్తీక్ హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

న్యాయ సలహా కేంద్రం ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలి

» అంగన్‌వాడీ కార్యకర్తలకు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి సన్యాసినాయుడు సూచన

మర్రిపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : న్యాయ సలహా కేంద్రాల ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించేప్రయత్నంలో అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది భాగస్వామ్యం కావాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి జిల్లా సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. బుధవారం ఆర్ అండ్ బీ జంక్షన్ సమీపంలో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఉచిత న్యాయసలహాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా మహిళలు గృహహింస, వేధింపుల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించే విధంగా తీసుకొచ్చిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు భారత ప్రభుత్వం ఈ-శ్రమ్ యోజనను ప్రారంభించిందని, అన్ని రంగాల్లో ఉన్న అసంఘటిత కార్మికుల వివరాలను సేకరించి వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడానికి ప్రభుత్వం ఈ-శ్రమ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించిందన్నారు. అసంఘటిత రంగంలో పని చేసే ఏ వ్యక్తి అయిన ఈ-శ్రమ్ కార్డు ఫారమ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సీడీపీవోలు ఎంవీ రమణకుమారి, ఎం.శ్రీలత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి.నరేష్, పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ సన్యాసినాయుడు

ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం

అక్కయ్యపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ 42వ వార్డు రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయి ధ్యాన మందిరంలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయం ప్రాంగణంలో 108 మంది మహిళలు స్వహస్తాలతో అమ్మవారికి కుంకుమ పూజ, పంచామృతాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో సాయి ధ్యానమందిరం వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, ఆర్య వైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖ కవి, రచయిత చల్లా రాంబాబు

అలరించిన కవి సమ్మేళనం

సీతంపేట, మే 7, (ఆంధ్రజ్యోతి): సీతంపేట రాజేంద్రనగర్‌లో గల ప్రిజమ్ కళాశాలలో సహృదయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కవి సమ్మేళనం సాహితీప్రియులు, ఆహుతులను అలరించింది. సభకు అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ కవి గమ్యం, కర్తవ్యం మనిషి కన్నీళ్లు తుడవడం, కవిత్వం ప్రపంచ గతిని నిర్దేశించే దీపస్తంభం వంటిదని, కవికి జ్ఞానంకంటే ప్రేమతోనే పని ఉందన్నారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ రచయిత చల్లా రాంబాబు మాట్లాడుతూ కవిత్వంలో ఒక భాగమే గజల్ అన్నారు. కవిత్వం అక్షర తాండవం, అన్వేషణ, తీరని అవేదన, పద విన్యాసం, ఉద్వేగం, అవేశం అని పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీ విశ్లేషకులు డాక్టర్ డీవీ సూర్యారావు మాట్లాడుతూ కవిత్వం సర్వజనీకమని, స్వరకాలాత్మికమన్నారు. కవి, దర్శనికుడు, తాత్వికుడు, ప్రవక్తగా అభివర్ణించారు. పలువురు కవులు, రచయితలు నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. కార్యక్రమంలో సీహెచ్ చిన సూర్యనారాయణ, కుప్పిలి భీమేశ్వరరావు, కె.రాంప్రసాద్, సోమంచి వినయభూషణరావు, పిళ్లా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం కావాలి

సీతమ్మధార, మే 7, (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇన్‌స్టిట్యూట్‌లోని అధ్యాపకుల కోసం ఐక్యూఏసి ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్‌పై సెమినార్‌ను బుధవారం నిర్వహించారు. థియరీ, లేబొరేటరీ కోర్సులు, కోర్సుల ఫలితాలు, ప్రోగ్రామ్ ఫలితాల సాధన గణన అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు అధ్యక్షత వహించిన బుల్లయ్య కళాశాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దీపక్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలన్నారు.ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జె.బాబు, ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.రాజేష్‌కుమార్ పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ కళాశాల నుంచి అధిక సంఖ్యలో అధ్యాపకులు పాల్గొన్నారు.

గొల్లలపాలెంలో ఉచిత వైద్య శిబిరం

డాబాగార్డెన్స్, మే 7 (ఆంధ్రజ్యోతి) : అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకుని అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గొల్లలపాలెం వద్ద బుధవారం ఉచిత వైద్య శిబిరం, అల్లూరి విజ్ఞాన కేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేపట్టారు. తొలుత సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు, తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవీకే ఇన్‌చార్జ్ జి. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్లాస్ పెయింటింగ్ శిక్షణ

మురళీనగర్, మే 7 (ఆంధ్రజ్యోతి) ; మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా నిర్వ హిస్తున్న గ్లాస్ పెయింటింగ్ ఉచిత శిక్షణ బుధవారంతో ముగిసింది. చివరి రోజు క్లబ్ అధ్యక్షుడు ఎస్. భానుప్రకాష్ అధ్యక్షతన క్లబ్ పూర్వపు ప్రెసిడెంట్ కేజీ కృష్ణారావు చేతుల మీదుగా బాలలకు బహుమతులు అందించారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మాధవధార, మే 7 (ఆంధ్రజ్యోతి) ; ఎస్‌ఎస్‌టీఎల్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్ 2 ఈఈ బీకే నాయుడు తెలిపారు. గ్రీన్ ఫీడర్ పరిధిలోని పలు నివాసాలకు, 11కేవీ సీతన్న గార్డెన్స్ ఫీడర్ పరిధిలోని ఎంఎస్‌ఆర్ పార్క్ రోడ్, కళింగనగర్ జంక్షన్, తెన్నేటినగర్ ప్రాంతాలకు సరఫరా ఉండదన్నారు.



మాక్ డ్రిల్‌లో పాల్గొన్న బృందాలు



బెంచీల కింద రక్షణ పొందుతూ...

యుద్ధానికి సిద్ధమయ్యేలా మాక్ డ్రిల్

మహారాణిపేట, మే 7 (ఆంధ్రజ్యోతి) : పాత నగరం మాక్ డ్రిల్‌తో యుద్ధ భూమిలా మారింది. తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రంలో ఆయుధ కర్మాగారాలు, అనేక పరిశ్రమలతో పారిశ్రామిక నగరం కావడంతో విశాఖకు ప్రమాదం పొంచి ఉందని కేంద్రం హెచ్చరికలు జారీ చేయడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేసే విధంగా పలు మార్గదర్శకాలు సూచించింది. ఈమేరకు బుధవారం సాయంత్రం పాత నగరం పోర్టు ట్రస్టు పరిధిలో పౌర రక్షణ విభాగం ఆధ్వర్యంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖ, వైద్య విభాగం, సచివాలయ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధ సమయంలో జరిగే ప్రమాదాలను ఎలా నివారించాలి, ప్రజలను ఏవిధంగా కాపాడాలి అన్న సూచనలతో మాక్ డ్రిల్ కొనసాగింది. ముందుగా రాణీ గారి బొమ్మ ప్రాంతం వద్ద యుద్ధ సైరన్ మోగించారు.అక్కడ రెండు భవనాలపై బాంబు దాడికి గురైనట్టు ముందుగా పొగలు వ్యాపించాయి. వెంటనే మాస్కులు ధరించిన ఎన్‌డీఆర్ఎఫ్ ఎస్‌డీఆర్ఎఫ్ దళాలు అగ్నిమాపక దళ సిబ్బంది చేరుకున్నారు. నిచ్చెనలతో భవనంలోకి చేరుకుని ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించారు. అలాగే ప్రభుత్వ క్వీన్‌మేరీ బాలిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మాక్‌డ్రిల్‌లో శత్రు దేశం వేసిన బాంబు దాడుల్లో భవనం ధ్వంసమైనప్పుడు అందులో చిక్కుకున్న వారిని బృందాలు ఏవిధంగా కాపాడాయో చేసి, చూపించారు. మాక్‌డ్రిల్‌ను కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సీపీ శంఖబ్రాత బాగ్చి, ఐజీ రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.



డీఆర్ఎం కార్యాలయం ఆవరణలో ...

రైల్వే సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

విశాఖపట్నం : కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు శత్రువుల దాడి సమయంలో చేపట్టే చర్యల అనుకరణలతో తూర్పు కోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ సివిల్ డిఫెన్స్ వలంటీర్లు బుధవారం నిర్వహించిన మాక్ డ్రిల్ ఆకట్టుకుంది. డీఆర్ఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మాక్ డ్రిల్‌లో యుద్ధ సమయం, సంక్షోభం పరిస్థితుల్లో చేపట్టే సమగ్ర రెస్క్యూ ఆపరేషన్‌ను కళ్లకు కట్టినట్టు ప్రదర్శించి అబ్బురపరిచారు. పౌరుల రక్షణకు ఉపయోగించే వివిధ రెస్క్యూ మెలుకువలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న పౌరులను రక్షించే విధానంతోపాటు మంటలను నియంత్రించే పద్ధతిని అద్భుతంగా ప్రదర్శించారు. అలాగే దట్టమైన పొగతో నిండిపోయిన ప్రాం తంలో, కూలిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించి రక్షించే విధానం ఆకట్టుకుంది.

ఘనంగా వాసవీ మాత శోభాయాత్ర

మహారాణిపేట/సిరిపురం, మే 7 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా అమ్మవారి జయంతుత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాతసేవతో అమ్మవారిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. 102 మంది మహిళలతో సామూహిక కుంకుమార్చన జరిపారు. అలాగే అమ్మవారికి 102 రకాల పిండి వంటలు నైవేద్యంగా సమర్పించారు మధ్యాహ్నం ఆలయ ఆవరణలో ఐదు వేల మందికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు.సాయంత్రం ఆర్యవైశ్య సంఘాలు, వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మహారాణిపేటలోని అం బికాబాగ్ ఆలయం నుంచి కన్యాకాపరమేశ్వరి ఆలయం వరకు తప్పెటగుళ్లు, కేరళా వాయిద్యాల నడుమ శోభాయాత్ర నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్, కంకటాల మల్లిక్, పైడా కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

డాబాగార్డెన్స్ : వాసవీ మాత జయంతుత్సవాన్ని శ్రీవాసవాంబిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ ఆచరించి అనంతరం 108 మంది మహిళలు సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు.

డైట్ లెక్చరర్లుగా ఉపాధ్యాయులు

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లా విద్య, శిక్షణ సంస్థ కేంద్రాల (డైట్...డిస్ట్రిక్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్)లో అధ్యాపకులుగా మూడేళ్లపాటు డిప్యూటేషన్‌పై పనిచేయడానికి ప్రభుత్వ, జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీ టీచర్లు నియమితులయ్యారు. గత నెలలో రాత పరీక్ష ఇంటర్వ్యూ నిర్వహించిన విద్యా శాఖ...తాజాగా జిల్లాల వారీగా ఎంపికైన వారి జాబితా విడుదల చేసింది. భీమునిపట్నం డైట్‌లో పనిచేయడానికి ఉమ్మడి విశాఖ జిల్లాలో 13 మందిని ఎంపిక చేశారు. సైకాలజీ లెక్చరర్‌గా నక్కపల్లి జడ్పీ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కె.శాంతి, ఫిలాసఫీ, సోషియాలజీకి చీడికాడ మండలం అప్పలరాజుపురం జడ్పీ పాఠశాల స్కూలు అసిస్టెంట్ పి.శ్రీనివాస్, ఆనందపురం మండలం బోయపాలెం జడ్పీ పాఠశాల స్కూలు అసిస్టెంట్ ఎం.వెంకటరమణ, ఇంగ్లీష్ సబ్జెక్టుకు అనకాపల్లి మండలం కూండ్రం జడ్పీ పాఠశాల స్కూలు అసిస్టెంట్ ఎం.అబ్దుల్ ఆషా, గొలుగొండ మండలం గుండుపాలెం జడ్పీ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కె.జనార్దనరావును నియమించారు. గణితానికి సీనియర్ లెక్చరర్‌గా కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఎస్.ఉదయశేఖర్, లెక్చరర్లుగా పెదగంట్యాడ మండలం నడుపూరు జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సీహెచ్ శ్రీధర్, కోటవురట్ల మండలం పాములవాక జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ వి.వసుంధర, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌కు కోటవురట్ల మండలం వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అల్లాఉద్దీన్, బయాలజీ/ఫిజిక్స్ లెక్చరర్‌గా కోటవురట్ల బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఎం.ఆనందరాజు ఎంపికయ్యారు.

సైన్స్ విభాగంలో సీనియర్ లెక్చరర్‌గా కశింకోట మండలం నర్సింగబిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.సునీత, బోటనీ/జువాలజీ లెక్చరర్‌గా ఆనందపురం జడ్పీ ఉన్నత పాఠశాల స్కూలు అసిస్టెంట్ ఆర్.శుభలక్ష్మి, ఫిజిక్స్ కెమిస్ట్రీ లెక్చరర్‌గా నగరంలోని చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ సీహెచ్ స్వామిని ఎంపిక చేశారు. డైట్‌కు ఎంపికైన హెచ్ఎం/స్కూలు అసిస్టెంట్లు ఆయా పాఠశాలల్లో రిలీవ్ కావాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది.

బచేలి, కిరండోల్ సెక్షన్‌లో డీఆర్ఎం తనిఖీలు

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు డివిజన్ పరిధిలోని బచేలి, కిరండోల్ సెక్షన్‌లో డీఆర్ఎం లలిత్ బొహ్రా బుధవారం పర్యటించి తనిఖీలు చేశారు. విండో ట్రైలింగ్ ద్వారా ఈ సెక్షన్‌లో జరుగుతున్న డబ్లింగ్ లైను నిర్మాణ పనులు, భద్ర తా చర్యలు, సైడింగ్స్ ట్రాక్‌లు, వంతెనలు, పాయింట్లు, క్రాసింగ్‌లు తనిఖీ చేశారు. అనంతరం ఎన్ఎండీసీలో పర్యటించి వ్యాగన్ డిశ్చార్జ్ సిలో వ్యవస్థను పరిశీలించారు. అలాగే ఎన్ఎండీసీ అధికారులతో సమావేశమై రేక్ లోడింగ్ సామర్థ్యంతో పాటు ట్రాఫిక్ కదలికలను పెంచడం, రవాణా లోడింగ్ మెరుగుపరిచే వ్యూహాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ గౌరి శంకరరావుతోపాటు బ్రాంచి అధికారులు పాల్గొన్నారు.

ఆమె ఎవరు?

... 5వ పేజీ తరువాయి

మహిళా అధికారిణి గతంలో నగరంలో పనిచేసినప్పుడు నోట్ల మార్పిడి కేసులో కానిస్టేబుల్ ద్వారా భారీగా డబ్బులు గుంజారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు ఆమెపై కేసు నమోదుచేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొన్నాళ్లపాటు సస్పెన్షన్‌లో ఉన్న ఆమె ప్రస్తుతం గుంటూరు జిల్లాలో పనిచేస్తున్నట్టు సమాచారం. నకిలీ ఏసీబీ అధికారితో కలిసి ఆమె ఏమైనా మోసాలకు పాల్పడ్డారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నట్టు తెలిసింది.

సొసైటీ ఉద్యోగులకు పీఆర్‌సీనా!?

... 5వ పేజీ తరువాయి

ఒకరు కలిసి ఇదంతా ప్లాన్ చేశారని, దీనికి కూటమి నాయకులు సహకరిస్తున్నారని తెలిసింది. విజయవాడ నుంచి మౌఖికంగా చెప్పినందున పీఆర్‌సీ ఇచ్చామని కార్పొరేట్ కార్యాలయం నమ్మబలుకుతోంది. దీనిపై సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి, జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వానికే లేఖ రాయాలని స్థానిక సంఘాలు సమాయత్తమవుతున్నాయి.

యుద్ధ వాతావరణం

... 5వ పేజీ తరువాయి

తీసుకువచ్చారు. అక్కడే తాత్కాలిక వైద్య శిబిరం ఏర్పాటుచేసి ప్రాథమిక చికిత్స కూడా అందించారు. క్వీన్ మేరీ పాఠశాలపై దాడి జరిగిందని సైరన్ ద్వారా హెచ్చరించి, ఆ సమయంలో సిబ్బంది, విద్యార్థులంతా ప్రాణాలు కాపాడుకోవడానికి బెంచీల కింద దాక్కోవాలని సూచించారు. సిబ్బంది, పిల్లలంతా ఆ విధంగానే చేసి, ఒకరికి మరొకరు సాయం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చి దగ్గరుండి పర్యవేక్షించారు. దొండపర్తిలోని వాల్తేరు రైల్వే డీఆర్ఎం కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు మాక్ డ్రిల్ నిర్వహించాయి. అలాగే విశాఖపట్నం పోర్టులో కూడా అక్కడి సిబ్బంది ఈ కార్యక్రమం చేపట్టారు.

నకిలీ ఏసీబీ అధికారి అరెస్టు

... 5వ పేజీ తరువాయి

విచారణ చేయనున్నట్టు పోలీసులు తెలిపారు.

సుధాకర్‌కు టీడీపీ నేతలతో పరిచయాలు...

సుధాకర్‌కు టీడీపీ నేతలతో పరిచయాలు ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. జీవీఎంసీ పదో వార్డు టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధిగా పేర్కొంటూ ఆ పార్టీ నేతలతో దిగిన ఫొటోలు అతని ఫోన్‌లో ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. అతని ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పీఎం పాలెం పోలీసులకు అప్పగించారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయంలో సుధాకర్ తరచూ కనిపిస్తుంటారని పోలీసులు సైతం చెబుతుండడం విశేషం.

మహిళా ఖాకీ దందా

... 5వ పేజీ తరువాయి

చెప్పినట్టు చేయాల్సిందేనని, కాదని ఎంత తాపత్రయపడినాసరే ఆమె చెప్పినట్టే జరుగుతుందని, కాబట్టి భర్తతో విడాకులు తీసుకోవాలని ఒత్తిడి చేశారు. ఈ కేసులో బాధితురాలి భర్త నుంచి సదరు మహిళా అధికారిణికి డబ్బులు అందాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో బాధితురాలు మంగళవారం రాత్రి నేరుగా సీపీ శంఖబ్రతబాగ్చికి ఫోన్ చేసి తన పరిస్థితితోపాటు మహిళా పోలీస్ అధికారిణి తరఫున ప్రైవేటు వ్యక్తి ఫోన్ చేసి విడాకులు తీసుకోవాలని ఒత్తిడి చేశారని ఫిర్యాదు చేశారు. సీపీ వెంటనే నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ అప్పలరాజుకు ఫోన్ చేసి ఆ కేసును వేరొక అధికారికి అప్పగించడంతోపాటు బాధితురాలికి ఫోన్ చేసి మహిళా పోలీస్ తరఫున మాట్లాడుతున్నానని చెప్పిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే మహిళా పోలీస్ అధికారిపై ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీనిపై సీపీ శంఖబ్రతబాగ్చి వివరణ కోరగా తనకు ఒక మహిళ ఫోన్ చేసి, మహిళా పోలీస్ స్టేషన్‌లోని అధికారిపై ఫిర్యాదుచేయడం వాస్తవమేనని, ప్రైవేటు వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఆదేశించామన్నారు. బాధితురాలు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.

కొత్తగా బియ్యం కార్డులు

... 5వ పేజీ తరువాయి

ఉద్యోగులు చెబుతున్నారు. జిల్లాలో గడచిన రెండున్నరేళ్లలో బియ్యం కార్డు కోసం సుమారు రెండు వేల మంది వరకూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గతంలో స్పందన)లోనే ఎక్కువగా వస్తుంటాయి. జిల్లాలో ప్రస్తుతం 5.29 లక్షల బియ్యం కార్డులు ఉండగా, వాటిలో 15,91,448 మంది సభ్యులు (యూనిట్లు) ఉన్నారు. వారికి ప్రతి నెల రమారమి ఎనిమిది వేల టన్నుల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇదిలావుండగా రేషన్ కార్డుల్లో మార్పులకు కూడా ప్రభుత్వం అవకాశం వచ్చింది. ఉదాహరణకు ఒక ఇంట్లో యజమాని తన కుమారుడికి వివాహం చేసిన తరువాత కోడలి పేరును కార్డులో చేర్చాలి. అలాగే కుమార్తె పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్లిపోతే కార్డు నుంచి పేరు తొలగించాలి. ఇంకా కొడుకు, కోడలు కొత్తకాపురం పెట్టుకుంటే వారికి వేరుగా కార్డు కావాలి. ఇటువంటి వారంతా మార్పు కోసం చాలాకాలం నుంచి ఎదురుచూస్తున్నారు. కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన తరువాత పెళ్లై అత్తవారింటికి వెళ్లినా ఆమె ఆధార్ నంబరు అనుసంధానం చేసి ఉండడంతో కార్డు రద్దు అయినట్టు గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదులు వచ్చాయి. తాజా నిర్ణయం మేరకు కొన్ని కార్డులు పునరుద్ధరణకు అవకాశం ఉంది. నగరానికి అనేక ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చే వారంతా కొత్తకార్డుకు దరఖాస్తు చేసుకుంటారని, దీంతో నగరంలో కార్డుల సంఖ్య పెరుగుతుందని పౌర సరఫరాల అధికారులు అంచనా వేస్తున్నారు.

సమ్మెను విజయవంతం చేయండి : కార్మిక సంఘాలు

మహారాణిపేట, మే 7 (ఆంధ్రజ్యోతి) : లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 నిర్వహించే సమ్మెను ప్రజలు విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. బుధవారం జగదాంబ కూడలిలో ఉన్న సీఐటీయూ భవనంలో అఖిల పక్ష కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులను నాశనం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. సమ్మెలో భాగంగా 16, 17వ తేదీల్లో బైక్ ర్యాలీలు నిర్వహిస్తామని, 20న డీఆర్ఎం ఆఫీస్ నుంచి భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఆర్‌కేఎస్‌వీ కుమార్, నాగభూషణం, ఎం. మన్మథరావు, ఎస్. కనకరావు తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న క్షత్రియ సంఘ ప్రతినిధులు

విప్లవ వీరుడు అల్లూరికి నివాళి

గాజువాక, మే 7 (ఆంధ్రజ్యోతి): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని బుధవారం గాజువాక క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి సంఘం అధ్యక్షుడు ఎంవీ సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి దీనంకొండ కృష్ణంరాజులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటి యువతకు అల్లూరి సీతారామరాజు ఆదర్శనీయుడన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధి జీఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: ఇక్కడి సత్రం జంక్షన్‌లో మహాత్మాగాంధీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు చిత్తా రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్లూరి ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కరణం జగదీశ్, డి.సుబ్బరాజు, ఎం.వెంకటరావు, లక్ష్మణ్, ఎం.అప్పారావు, సన్యాసిరావు, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

కీలక కూడళ్లలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు సన్నాహాలు

గాజువాక, మే 7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ గాజువాక జోన్ పరిధిలో గల పలు వార్డుల్లోని కీలక జంక్షన్లలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల లైట్లు ఉన్నప్పటికీ కొన్నిచోట్ల వెలగడం లేదు. మరమ్మతులకు గురైన చోట కొత్త లైట్లు వేసేందుకు, లైట్లు లేనిచోట కొత్తవి ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళికను రూపొందిస్తున్నారు.

రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నివాళి

పెదగంట్యాడ, మే 7 (ఆంధ్రజ్యోతి): నోబెల్ అవార్డు గ్రహీత, జాతీయగీత రూపకర్త రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని ఏపీ వికలాంగుల నెట్ వర్క్ (ఎన్‌పీడీవో) ఆధ్వర్యంలో స్థానిక సీడబ్ల్యూసీలో బుధవారం నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు జీలకర్ర రమణ రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు భువనేశ్వరి దేవి, తులసీదాస్, ఎస్.ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

'హెల్త్ కార్డులు అందజేయాలి'

ఉక్కుటౌన్‌షిప్, మే 7 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటులో వీఆర్ఎస్, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు విడాల్ మెడికల్ హెల్త్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులను అందజేయాలని కోరుతూ సంస్థ ఎగ్జిక్యూటివ్ బి.గణేశ్‌కు టీఎన్‌టీయూసీ ప్లాంట్ ధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగరంలోని విడాల్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. విడాల్ కార్డులను తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని కోరగా.. ఈ నెల 9న కార్డులు అందజేస్తామని చెప్పినట్టు సత్యనారాయణ తెలిపారు.

సినిమా గైడ్

- **హిట్** : జగదాంబ, సంగం, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లలిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)
- **రెట్రో** : మెలోడి, శరత్, శ్రీకన్య, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి)
- **అర్జున్ సన్నాఫ్ వైజయంతి** : సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **ఓదెల-2** : శ్రీలీలామహల్, సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **కోర్ట్** : వెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 13, వంకాయలు (తెలుపు) 30, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 22, పచ్చిమిర్చి 20, కాకరకాయలు 34, బీరకాయలు 36, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 28, క్యాబేజి 15, క్యారెట్ 28 దొండకాయలు 22, బంగాళదుంపలు 20, అరటి కాయ 9, మునక్కాడలు (కిలో) 48, అల్లం44, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 100, బద్దచిక్కుడు 46, దోసకాయలు 18, వెల్లుల్లి 100, కొబ్బరికాయ 25, బీన్స్ 74, కీరదోస 34, కాప్సికమ్ 50, పొట్లకాయ 28, చేమదుంపలు 28 చిలగడదుంపలు 36, కంద 80,దేముడుచిక్కుడు 44, గోరు చిక్కుడు 30, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్ కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	505
విజయనగరం	509
శ్రీకాకుళం	509

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	130
లైవ్ ధర	150
విత్ స్కిన్	270
స్కిన్‌లెస్	280



దువ్వాడలో సాగు చేస్తున్న ఆకుకూరలు



సంధ్యానగర్‌లో మిర్చి పంటను సాగు చేస్తున్న దృశ్యం

విస్తారంగా కూరగాయల సాగు

లాభదాయకంగా ఉండడంతో ఆసక్తి కనబరుస్తున్న రైతులు

కూర్మన్నపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి): కూరగాయలు, ఆకుకూరలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కూర్మన్నపాలెం పరిసర ప్రాంతాల్లోని పలు గ్రామాల రైతులు వాటి సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చన్న ఉద్యానవనశాఖ అధికారుల సూచనల మేరకు చాలామంది రైతులు కూరగాయలు,ఆకుకూరలను పండిస్తున్నారు. దువ్వాడ, సంధ్యానగర్, వెదుళ్ల నరవ, గంగవరం, కొత్తూరు, తదితర గ్రామాల్లో ఆయా పంటలను సేంద్రియ ఎరువులతో అధికంగా సాగు చేస్తున్నారు. వ్యవసాయ మోటార్లు అందుబాటులో ఉన్న రైతాంగమంతా వీటిపైనే దృష్టి సారించింది.

ముఖ్యంగా వంగ, బెండ, బరబాటి, టమాటా, గోరు చిక్కుడు, బీర, కాకరకాయ, క్యాబేజీ, తదితర కూరగాయలు,ఆకుకూరలను పండిస్తున్నారు. లాభదాయకంగా ఉంటుం డడంతో వందల ఎకరాల్లో కూరగాయల సాగు చేస్తున్నామని పలువురు రైతులు పేర్కొంటున్నారు. పండించిన కూరగాయలు, ఆకుకూరలను గాజువాక, సింధియా, పూర్ణామార్కెట్, తదితర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్టు వారు చెబుతున్నారు. ఉద్యానవనశాఖ అధికారులు సలహాలు, సూచనలను తాము పాటిస్తున్నామన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కూరగాయలు, ఆకుకూరలకు మంచి డిమాండ్ ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని తామంతా వాటి సాగుపై దృష్టిసారించామని పేర్కొంటున్నారు. అనుకున్నంత మేర వర్షాలు కురవకపోవడంతో తామంతా ఎక్కువ శాతం కూరగాయల పంటలనే నమ్ముకున్నామని పలువురు రైతులు తెలిపారు.

ప్రజా పోరాటాల్లో భాగస్వాములు కావాలి

పార్టీ శ్రేణులకు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పిలుపు

పెదగంట్యాడ, మే 7 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికి ప్రజలు చేస్తున్న పోరాటాల్లో పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పిలుపునిచ్చారు. ఇక్కడి పోతిన సన్యాసిరావు భవన్‌లో బుధవారం జరిగిన సీపీఐ గాజువాక నియోజకవర్గ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలందరూ నిత్యం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం చేస్తున్న పోరాటాల్లో సీపీఐ శ్రేణులు ముందు వరసలో నిలవాలని కోరారు. మహా నగరంలో నానాటికీ పెరుగుతున్న కాలుష్యం, పేదలకు సొంత ఇళ్ల మంజూరు వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి కంట్రోల్ కమిషన్ సభ్యుడు ఏజే స్టాలిన్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోదీ హయాంలో అన్ని రంగాలు వెనకబడ్డాయన్నారు. మహా సభల్లో విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ జి.జనార్ధనరావు, సీపీఐ నాయకులు జి.ఆనంద్, కె.అచ్యుతరావు, పి.దుర్గారావు, కె.పోతయ్య, కె.మాధవరావు, వై.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ గాజువాక నియోజకవర్గ కార్యదర్శిగా కె.సత్యనారాయణతో పాటు మరో 15 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.



మహా సభల్లో మాట్లాడుతున్న ఎం.పైడిరాజు

భక్తి ప్రపత్తులతో వీరబ్రహ్మేంద్రస్వామి సమాధి ఆరాధనోత్సవాలు

పెదగంట్యాడ, మే 7 (ఆంధ్రజ్యోతి): కాలజ్ఞాన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి ఆరాధనోత్సవాలను నెల్లిముక్కులోని శ్రీగోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి పూజలు జరిపారు. స్థానిక నాయకులు జి.మహేశ్వరరెడ్డి, జి.సత్యారావు, ఆలయ కమిటీ సభ్యులు ఎం.శ్రీరామమూర్తి, కె.అప్పలరాజు, డి.గురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుటౌన్‌షిప్: పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధనోత్సవాలను ఉక్కు టౌన్‌షిప్‌లోని విశ్వకర్మ పరమేశ్వర ఆలయంలో ఘనంగా నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్లాంట్ రక్షణార్థం హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: బెల్ హెచ్‌పీవీపీ విశ్వకర్మ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ కమ్యూనిటీ హాల్‌లో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో కంపెనీ ఈడీ జి.సుబ్రహ్మణ్యం, అధికారులు ఎ.లీల, కె.చంద్రశేఖర్, కార్మిక నాయకులు ఎస్ సాహు, కె.దేముడు, బి.బాబూరావు, పీవీఎస్ రాజుతో పాటు కె.ముత్యాలనాయుడు, కె.ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌పై హర్షం

గాజువాక, మే 7 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ ఉగ్రవాదులపై కేంద్రం దాడులకు పాల్పడడం పట్ల హిందూ ధర్మ పరివార్, బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గాజువాకలో బుధవారం జరిగిన సమావేశంలో బీజేపీ నియోజకవరగ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ కశ్మీరులో పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రమూకలు దాడి చేసి హతమార్చడం దారుణమన్నారు. అందుకు ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ ఉగ్రమూకలపై దాడి చేసి పలువురికి హతమార్చడం దేశానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు సంతోష్, కృష్ణారెడ్డి, ప్రసాద్‌శర్మ, నాగబాబు శర్మ, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీనివాస కల్యాణం

పెందుర్తి, మే 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక వెంకటాద్రి శిఖరంపై గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీనివాస పద్మావతిల కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను పవిత్ర గంగానదీ జలాలతో అభ్యంగన స్నానమాచరింపజేశారు. చీనీ,చీనాంబరాలతో కూడిన ధవళ వస్త్రాలను ధరింపజేసి, ఆభరణాలతో అలంకరించారు. శ్రీనివాసుడు, పద్మావతి దేవేరులను ముత్యాల పల్లకిలో ఆశీనులు గావించారు. వెంకటాద్రి శిఖరం, ఆలయ గర్భగుడిలో నూతన వధూవరులను ముమ్మార్లు ప్రదిక్షణలు చేయించారు. అనంతరం సుదర్శన కల్యాణ మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఉత్సవమూర్తులను అధిష్ఠింపజేసి, శ్రీనివాస, పద్మావతిల పరిణయాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముత్యాలు తలంబ్రాలు, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ ఘట్టాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులతో రుత్వికుల బృందం చేసిన కల్యాణ నృత్యం భక్తులను ఓలలాడించింది. గోవింద నామస్మరణతో వెంకటాద్రి మార్మోగింది.



వెంకటాద్రి ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

సందడిగా ఆలయ వార్షికోత్సవం

పెందుర్తిరూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి): పాపయ్యరాజుపాలెం ఆర్డీసీ కాలనీలోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం బుధవారం సందడిగా జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి పూజలు చేశారు. కార్పొరేటర్ ముమ్మన దేముడు, టీడీపీ నేత గండి వంశీదీప్ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. పేరూరి చినబాబు, రోమాల శ్రీను, సన్ని, ఆలయ కమిటీ సభ్యులు రామసూరి, నాయుడు, కేవీఆర్ లక్ష్మి, బీజేపీ నేతలు చిక్కాల సతీష్, చీర అప్పలరాజు పాల్గొన్నారు

జాబ్‌మేళాతో యువతకు ఉపాధి కల్పన

» పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు



జాబ్‌మేళాపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, మే 7 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా అధికారులు జాబ్‌మేళా చేపట్టాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు అన్నారు. ఏపీ స్కిల్ డెవెలప్‌మెంట్ సహకారంతో ఈనెల 9న పెందుర్తి ఉన్నత పాఠశాలలో జరగనున్న మెగా జాబ్‌మేళాపై బుధవారం సుజాతనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో అధికారులు, కూటమి నేతలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. జాబ్‌మేళా నిర్వహణ, కార్యచరణపై సూచనలిచ్చారు. దరఖాస్తుల రిజిస్ట్రేషన్, ఉపాధి కల్పన సంస్థలపై చర్చించారు. మేళాకు సుమారు రెండు వేల మంది హాజరవుతారని అంచనా వేశారు. యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, నేతలు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. అంతకు ముందు జాబ్‌మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఎనిమిదో జోన్ జెడ్సీ హేమావతి, పెందుర్తి, సబ్బవరం, పరవాడ ఎంపీడీవోలు కొల్లి వెంకటరావు, పద్మజ, ధర్మారావు, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి చాముండేశ్వరరావు,టీడీపీ, జనసేన నేతలు సేనాపతి శంకరరావు, గొర్లె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అందజేశారు. గుడిమెట్ల ఇందుమతికి రూ.6లక్షలు, బాడిదిపోయిన ఈశ్వరమ్మకు రూ.31 వేల చెక్కులను అందించారు

టీడీపీ వార్డు అధ్యక్ష ఎంపికకు కసరత్తు

మల్కాపురం, మే 7 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 59వ వార్డు తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్ష ఎంపిక వాయిదా పడింది. ప్రస్తుత అధ్యక్షుడు వంశీకృష్ణ అందుబాటులో లేకపోవడంతో మరొకరిని నియమించాలని ఎమ్మెల్యే గణబాబు నిర్ణయించారు. ఈ మేరకు హిమాచల్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పదవిని మితిరెడ్డి శంకర్, పూడి భాస్కరరావు, ఉరుకూటి హరి, ఎదురు కృష్ణారావు ఆశిస్తున్నారు. వారితో మాట్లాడేందుకు నేతలు సీతారాం, రమణలను నియమించడంతో వారు బుధవారం సమావేశం నిర్వహించారు. వార్డులో 16 మంది బూత్ కన్వీనర్‌లకు ఐదుగురే హాజరయ్యారు. ఉరుకూటి హరిని నియమించాలని టీఎన్‌టీయుసీ అధ్యక్షుడు నక్కాల కృణరావు తెలియజేయగా, దీనిపై మితిరెడ్డి శంకర్ అభ్యంతరం తెలుపుతూ సమావేశంలో నుంచి వెళ్లిపోయారు. ఆ తరువాత విషయాన్ని ఎమ్మెల్యే గణబాబకు తెలియజేయడంతో ఆయన నలుగురినీ సమావేశపరిచి అభిప్రాయాలను తెలుసుకోమని ఆదేశించానని, అధ్యక్ష ఎన్నిక చేపట్టలేదన్నారు.

'బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి'

మల్కాపురం, మే 7 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా, బాలలపై జరిగే హింస మొదలైన సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మానవ హక్కుల కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో మాట్లాడారు. చిన్నారులు జీవితంలో స్పష్టమైన లక్ష్యంతో ముందుకుసాగాలని, క్రమశిక్షణ, పట్టుదల, దేశభక్తి అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ రమణ, ఈపీఎస్ బాగ్యలక్ష్మి, వై.అనసూయాదేవి, గ్రంథాలయాధికారి అజేయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి ఆరాధనోత్సవం

వేపగుంట, మే 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక బంటాకాలనీలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవసమాధి ఆరాదనోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విరాట్ విశ్వకర్మ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. వేపగుంట సెంటర్‌లో వీరబ్రహ్మేంద్రస్వామి సేవాసంఘం ఆధ్వర్యంలో జీవ సమాధి ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. నాయుడుతోట సాయిమాధవనగర్ విశ్వకర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జీవసమాధి ఆరాధనోత్సవాన్ని నిర్వహించారు.

ఎల్జీ పాలిమర్స్ బాధితులకు ఘన నివాళి

గోపాలపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): ఎల్జీ పాలిమర్స్ నుంచి విషవాయువు లీకైన దుర్ఘటనకు ఐదేళ్లు గడిచిన నేపథ్యంలో వెంకటాపురం గ్రామస్థులు బుధవారం మృతులకు ఘనంగా నివాళులర్పించారు. మృతుల చిత్రపటాల వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామస్థులు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, ఇప్పటికీ పరిహారం అందని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కంపెనీలో ఉపాధి కోల్పోయిన కార్మికులకు ప్రత్యామ్నాయం చూపించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.



వెంకటాపురంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిసున్న గ్రామస్థులు



క్రీడాకారులతో గాజువాక రవాణాశాఖ అధికారి జయప్రకాశ్, తదితరులు

కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు అభినందనలు

అగనంపూడి, మే 7 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఏయూలో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను బుధవారం స్థానిక సీడబ్ల్యూసీలో గాజువాక రవాణాశాఖ అధికారి జయప్రకాశ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ క్రీడాకారులు విజేతలుగా నిలిచి జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఆనందబాలు, కోచ్ అశోక్, స్థానిక నాయకులు బి.సత్యనారాయణ, పావని, పద్మ, సుజాత, భీష్మాచారి, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సంస్థ ప్రగతిలో ఉద్యోగుల పాత్ర కీలకం

స్టీల్‌ప్లాంట్ కోక్-ఓవెన్ విభాగాధిపతి దుర్గాప్రసాద్

ఉక్కుటౌన్‌షిప్, మే 7 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ మరింత ప్రగతి సాధించేందుకు ప్రతి ఉద్యోగి శ్రమించాలని కోక్-ఓవెన్ విభాగాధిపతి ఎంవీఎస్ దుర్గాప్రసాద్ అన్నారు. విభాగంలోని అధికారులు, ఉద్యోగులు, కార్మిక నాయకులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటుకు ఈ విభాగం గుండె వంటిదని, ఇందులో చేసిన ఉత్పత్తి ఆధారంగానే కర్మాగారంలోని మిగతా విభాగాల్లో ఉత్పత్తి ఆధారపడి ఉంటుందన్నారు. ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషితోనే విభాగంలో అత్యధిక ఉత్పత్తి సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌ను విభాగం అధికారులు, ఉద్యోగులు సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు జీబీ శ్రీనివాసరావు, సిన్హా, కోటేశ్వరరావు, శాస్త్రి, నాయకులు కొమ్ము ప్రసాదరావు, టి.కనకరాజు, శివరామకృష్ణ, రాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ 79వ వార్డు అధ్యక్షుడిగా జగదీశ్



కరణం జగదీశ్

అగనంపూడి, మే 7 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ 79వ వార్డు అధ్యక్షుడిగా పాత అగనంపూడికి చెందిన కరణం జగదీశ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం పార్టీ జిల్లా అధిష్టానం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. తనను వార్డు అధ్యక్షుడిగా నియమించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్‌లకు జగదీశ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

విద్యుత్ ఉపకరణాలు దగ్ధం

లైన్‌మన్ నిర్వాకమే కారణమంటూ ఫిర్యాదు

కూర్మన్నపాలెం, మే 7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87వ వార్డు పరిధి తిరుమలనగర్ రోడ్డు నంబర్-4లో ఓ విద్యుత్ లైన్‌మన్ నిర్వాకం వల్ల తమ ఇంట్లోకి ఎంసీబీ బాక్సులు, పలు విద్యుత్ ఉపకరణాలు, సీటింగ్ దగ్ధమైందంటూ వాసి విశ్వేశ్వరరావు అనే వ్యక్తి వడ్లపూడిలోని విద్యుత్‌శాఖ అధికారులకు, దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల తాను సొంత పనుల నిమిత్తం ఊరెళ్లి తిరిగి వచ్చి చూసేసరికి ఇంట్లోని విద్యుత్ ఉపకరణాలు కాలిపోయి ఉన్నాయన్నారు. దీనిపై ఆరా తీయగా ఓ లైన్‌మన్ రెండు సర్వీస్ పోల్స్‌పై రాంగ్ కనెక్షన్ ఇవ్వడమే ఇందుకు కారణమని తెలిసిందని, అందువల్ల తనకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. తనకు న్యాయం జరగకపోతే వినియోగదారుల కోర్టును ఆశ్రయిస్తానని పేర్కొన్నారు.

మేయర్ పీలాకు టీడీపీ నాయకుల అభినందన



మేయరు పీలాను సత్కరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

పెందుర్తిరూరల్, మే 7 (ఆంధ్రజ్యోతి): నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన పీలా శ్రీనివాసరావును 95వ వార్డు లక్ష్మీపురం, గవరపాలెం, చింతలఅగ్రహారం తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం అతని స్వగృహంలో కలిసి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. పెందుర్తి ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మాజీ ఎంపీపీ కాళ్ల వరలక్ష్మి, సర్పంచి దాడి గోపి అప్పలనాయుడు, మాజీ సర్పంచులు ఆళ్ల తాతారావు, పి.అప్పారావు, శ్రీనివాసరావు, బొడ్డేటి సతీష్ శ్రీనివాస్, సుధాకర్, సంతోష్, బండిరాజు, నూకరాజు పాల్గొన్నారు.

యుద్ధం... సిద్ధం

- నగరంలోని ఐదు ప్రాంతాల్లో మాక్ డ్రిల్‌తో అవగాహన
- పర్యవేక్షించిన కలెక్టర్, సీపీ

పాకిస్థాన్‌తో యుద్ధం వచ్చే సూచనలు ఉండడంతో ఆ దేశం దాడులు చేస్తే ప్రజలు స్పందించే విధానంపై అవగాహన కల్పించేందుకు బుధవారం నగరంలోని ఐదు ప్రాంతాల్లో 'మాక్ డ్రిల్స్' నిర్వహించారు. నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులు పిలుపునివ్వడంతో పెద్దఎత్తున స్పందన లభించింది. ఈ సందర్భంగా యుద్ధ వాతావరణంలో పౌరులు ప్రాణాలు కాపాడుకోవడం, ఇతరులను రక్షించే విధానం, ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసులు, ఇతర రక్షణ దళాల సహాయం తీసుకోవడంపై అవగాహన కల్పించారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి









బాధితులకు బాసటగా...



వన్‌టౌన్ రాణిబొమ్మ వద్ద సివిల్ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం



ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో బాధితుడ్ని రక్షిస్తున్న సిబ్బంది



క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం



క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తున్న స్థానికులు







రోప్ వే ద్వారా క్షతగాత్రులను రక్షిస్తున్న రక్షణ దళాలు



ఏయూలో గాయపడిన వారికి సేవలు అందిస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది



వన్‌టౌన్ రాణిబొమ్మ వద్ద మాక్ డ్రిల్‌ను చూస్తున్న నగర వాసులు



పరిశీలిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జేసీ మయూర్ అశోక్, పోలీసులు

అవగాహనతోనే తలసేమియాకు చెక్!

ఎర్ర రక్తకణాల్లో లోపంతో వచ్చే వ్యాధి

- వంశపారంపర్యంగా సంక్రమించే అవకాశాలు ఎక్కువ
- సత్వర గుర్తింపు, చికిత్సతో సాంత్వన
- నేడు ప్రపంచ తలసేమియా నివారణ దినం



బీచ్ రోడ్డు, మే 7, (ఆంధ్రజ్యోతి): **తలసేమియా... ఎర్ర రక్తకణాల్లో తలెత్తే లోపం కారణంగా వచ్చే వ్యాధి. తగిన సమయంలో లక్షణాలను గుర్తించి, చికిత్స తీసుకోకపోతే ప్రాణాలను హరించే భయంకరమైన వ్యాధి. తల్లిదండ్రులనుంచి పిల్లలకు సంక్రమించే జన్యుపరమైన వ్యాధి తలసేమియా. మన దేశంతో పాటు ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ దేశాలు, దక్షిణ చైనా ప్రాంతాల్లో ఎక్కువ. తల్లిదండ్రుల్లో జన్యుపరమైన లోపాలు, వ్యత్యాసాల వల్ల పిల్లలకు వ్యాధి సంక్రమిస్తుంది. వారసత్వంగా కూడా సంక్రమించే అవకాశాలెక్కువ. వ్యాధి బారిన పడినవారు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతారు. నేడు ప్రపంచ తలసేమియా నివారణ దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' కథనం.**

మానవ మనుగడకు ఆక్సిజన్ అత్యవసరం. మనం తీసుకునే ఆక్సిజన్‌ను రక్తంలోని ఎర్ర రక్తకణాల్లో ఉండే హిమోగ్లోబిన్ శరీరంలోని ప్రతి భాగానికీ చేరవేస్తుంది. ఎర్ర రక్తకణాలు ఏర్పడకపోతే త్వరగా చనిపోతాయి. దీనివల్ల శరీరంలో రక్తం శాతం తగ్గి, ఫలితంగా రక్తహీనత ఏర్పడుతుంది. దీనివల్ల ఏర్పడే సమస్యే తలసేమియా. ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది ఈ వ్యాధితో బాధ పడుతున్నారు.

తలసేమియా రకాలు: ఆల్ఫా తలసేమియా, బీటా తలసేమియా తీవ్రత ఆధారంగా వ్యాధిని నాలుగు రకాలుగా వర్గీకరించారు.

తలసేమియా ట్రేడ్: ఈ దశలో ఎర్ర రక్తకణాలు సాధారణం కంటే చిన్నవిగా ఉంటాయి. వ్యాధి లక్షణాలు బయటపడవు.

తలసేమియా మైనర్: ఈ దశలో సాధారణ రక్తహీనత లక్షణాలు కనిపిస్తాయి. పరీక్షలు చేస్తే వ్యాధి నిర్ధారణ జరుగుతుంది.

తలసేమియా ఇంటర్మీడియా: ఈ దశలో కొందరిలో కాస్త తీవ్రంగా, మరి కొందరిలో తీవ్ర రక్తహీనత లక్షణాలు కనిపిస్తాయి. వీరు రక్తమార్పిడి చేసుకోవాల్సి వస్తుంది.

తలసేమియా మేజర్: ఇది ప్రమాదకరస్థాయి. తీవ్రమైన రక్తహీనత సమస్య ఏర్పడుతుంది. దీనివల్ల తరచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాపాయం సంభవిస్తుంది.

లక్షణాలివీ...

వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే మూడు నెలల నుంచి 18 నెలల మధ్య బయట పడుతుంది. ఎర్ర రక్తకణాలు నాశనమవడంతో శరీర రంగు పాలిపోతుంది. శారీరక ఎదుగుదల ఉండదు, పచ్చకామెర్లు సోకవచ్చు. ఆయాసం, అలసట, నీరసం, శరీరంలో వాతలు వస్తాయి. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. కాలేయం వాపు, కాళ్ల అల్సర్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. పిల్లలు తరచూ అనారోగ్యానికి గురవుతారు. వాంతులు, విరేచనాలు శ్వాసకోస సమస్యలు తలెత్తుతాయి. తీవ్రత తక్కువగా ఉన్నవారిలో ఏదైనా ఆపరేషన్ చేసే సమయం, స్త్రీలు గర్భం దాల్చినప్పుడు, కాన్పు తరువాత తలసేమియాను గుర్తించే వీలుంటుంది. కుటుంబంలో ఎవరికైనా తలసేమియా ఉంటే వారికి పుట్టిన పిల్లలకు పరీక్షలు చేయడం ద్వారా ప్రారంభంలోనే వ్యాధిని గుర్తించే వీలుంది.

వ్యాధి నిర్ధారణ...

సీబీసీ (కంప్లైంట్ బ్లడ్ కౌంట్) టెస్ట్, హిమోగ్లోబిన్ ఎలక్ట్రో ఫొరెసిస్, ఎఫ్‌పీ (ఫ్రీ-ఎరిత్రోసైట్ ప్రోటోపోర్ఫైరిన్), ఫెర్రిటిన్ వంటి పరీక్షలతో వ్యాధిని నిర్ధారించవచ్చు. గర్భిణుల్లో సీవీఎస్ లేదా యామ్ని సెంటెసిస్ పరీక్షతో పుట్టబోయే పిల్లలతో వ్యాధిని నిర్ధారించవచ్చు. ఆల్ఫా తలసేమియాను డీఎన్‌ఏ పరీక్షతో నిర్ధారిస్తారు.

చికిత్స విధానం

వయసు, ఆరోగ్య పరిస్థితి, వ్యాధి తీవ్రత, లక్షణాలు, మెడికల్ హిస్టరీ మందులకు స్పందించే తీరును బట్టి చికిత్సా విధానం ఉంటుంది. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నవారికి శరీరంలో ఎర్ర రక్తకణాల సంఖ్యను పెంచడానికి 15 నుంచి 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కిస్తారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

రక్తహీనత ఉంటే కారణాలు తెలుసుకోవాలి. వైద్యుల సూచన మేరకు హిమోగ్లోబిన్ ఎలక్ట్రోఫొరెసిస్ పరీక్ష చేయిస్తే వ్యాధి రకం, తీవ్రత తెలుస్తాయి. ఆ తరువాత జన్యుపరమైన పరీక్షలు చేసి, పిల్లలకు వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీనివల్ల తర్వాతి తరానికి వ్యాధి సంక్రమించకుండా చేసే వీలుంటుంది.



డీసీఐఎల్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి సంతను ఠాకూర్

విశాఖపట్నం, మే 7(ఆంధ్రజ్యోతి): కేంద్ర పోర్టులు, షిప్పింగ్, వాటర్‌వేస్ శాఖా మంత్రి సంతను ఠాకూర్ బుధవారం నగరంలోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (డీసీఐఎల్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం సంస్థ విభాగాధిపతులతో సమావేశమయ్యారు. దేశంలోని అన్ని నేవిగేషనల్ చానల్స్ అభివృద్ధికి డీసీఐఎల్ కృషి చేసేందుకు నిర్ణయించిందన్నారు. ఆత్మ నిర్భర భారత్ లో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. డీసీఐఎల్ చైర్మన్ ఎం.అంగముత్తు కార్పొరేషన్ చేపడుతున్న పనులను వివరించారు. సంస్థ ఎండీ అండ్ సీఈఓ దుర్గేశ్‌కుమార్ దుబే, సీజీఎం కెప్టెన్ ఎస్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సంతను ఠాకూర్

ఉక్కుకు సొంత గనులు కేటాయించాలని రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు

ఉక్కుటౌన్‌షిప్, మే 7 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటుకు సొంత గనులు కేటాయించాలంటూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర సింగరావు అన్నారు. ప్లాంటులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రైవేటు సంస్థలకు గనులను ధారదత్తం చేస్తున్నారని, కానీ ప్రభుత్వ రంగ సంస్థలకు మొండిచేయి చూపిస్తుండడం దారుణమన్నారు. బీజేపీ నేత గాలి జనార్ధనరెడ్డి అక్రమంగా ఇనుప ఖనిజం తవ్వకాలు చేసి విదేశాలకు ఎగుమతి చేశాడని, దీంతో ఆయనకు ఏడేళ్ల జైలు శిక్షను కోర్టు విధించిందని, ఇదంతా బీజేపీ ప్రభుత్వ అండతోనే జరిగిందన్నారు. దక్షిణ భారతదేశంలో మరో స్టీల్‌ప్లాంట్ రాకపోవటానికి కారణం గనుల కొరతే కారణమని పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంటుకు సొంత గనులను కేటాయించాలని ఎప్పటినుంచో కోరుతున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కేఎం శ్రీనివాస్, నాయకులు యు.రామస్వామి, వి.ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నరసింగరావు

ఈపీడీసీఎల్ పీడీగా వనజ

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఈపీడీసీఎల్ ప్రాజెక్ట్సు విభాగం డైరెక్టర్‌గా టి.వనజ, ఆపరేషన్స్ విభాగం డైరెక్టర్‌గా టీడీ సూర్యప్రకాశ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఇంధనశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పీడీ టి.వనజ బుధవారం సంస్థ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 1984లో ఏపీఎస్ఈబీబీ కేటీపీఎస్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా చేరి వివిధ విభాగాల్లో పనిచేసి, ఏపీఎస్పీడీసీఎల్ ఈడీగా 2022లో ఉద్యోగ విరమణ చేశారు. తనసేవలను గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యుత్‌శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్, చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న పీడీ వనజ

స్పోర్ట్స్ ఎరీనాకు ఎన్టీఆర్ పేరు పెట్టండి

- మేయర్‌కు టీడీపీ, జనసేన కార్పొరేటర్లు వినతి



మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

విశాఖపట్నం, మే 7 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా ఎంవీపీకాలనీలో నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాకు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావు పేరు పెట్టాలని టీడీపీ, జనసేన కార్పొరేటర్లు మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. మేయర్‌ను కలిసిన వారిలో గొలగాని మంగవేణి, పల్లా శ్రీనివాసరావు, పీతల మూర్తియాదవ్, గొలగాని పోలారావు తదితరులున్నారు.

గొలుసు దొంగను అరెస్టు చేసిన పోలీసులు

ఎంవీపీ కాలనీ, మే 7 (ఆంధ్రజ్యోతి): నేరం జరిగిన గంటల్లోనే పోలీసులు నిందితుడ్ని పట్టుకున్నారు. ఎంవీపీ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ లక్ష్మణరావు, ద్వారకా సీఐ చక్రధరరావు వివరాలను వెల్లడించారు. సీతమ్మధార ఎంఎంటీసీ కాలనీలో ఉంటున్న సుగ్గు జగదాంబ (75) మంగళవారం ఉదయం ఇంటి బయట పువ్వులను కోస్తుండగా తలకు ముసుగు ధరించి ద్విచక్ర వాహనంపై వచ్చిన యువకుడు ఆమె మెడలోని తులన్నర బంగారు గొలుసు తెంచుకుని పరారయ్యాడు. రంగంలోకి దిగిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించి, వన్‌టౌన్‌లోని జ్యూస్ సెంటర్ యజమాని వాహనంగా గుర్తించి, ఆరా తీయగా నిందితుడు ఏవీఎన్ కళాశాల డౌన్‌లోని సున్నపు వీధికి చెందిన నెమలి మణికంఠ(30)గా తేల్చారు. ఇతడిపై వివిధ స్టేషన్లలో 11 కేసులున్నట్టు తెలిసింది. అతడి నుంచి బంగారు గొలుసు, పల్సర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసును గంటల్లో ఛేదించిన ఏఎస్ఐ కిశోర్‌బాబు, డీఎస్ఐ అప్పలరాజు, పీసీలు హరిప్రసాద్, జగత్‌కిరణ్, సాయి, రాజేష్, అప్పలరాజు, అగస్టీన్‌లను డీసీపీ లతామాధురి, ఏడీసీపీ మోహన్‌రావుఅభినందించారు.

అదృశ్యమైన యువకుడు గాయాలతో ప్రత్యక్షం

ఉక్కుటౌన్‌షిప్, మే 7 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం అదృశ్యమైన ఓ యువకుడు గాయలతో ప్రతక్షమయ్యాడు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అగనంపూడికి చెందిన సబ్బవరపు శరణ్‌కుమార్ (19) ఈ నెల 5న ఉక్కు టౌన్‌షిప్‌లోని వాకింగ్ ట్రాక్‌కు వెళ్లి తిరిగి రాలేదు. పోలీసులకు తల్లి సంతోషికుమారి ఫిర్యాదు చేశారు. సాయంత్రం అగనంపూడి మార్గంలో తీవ్ర గాయాలతో పడివుండడాన్ని స్థానికులు గుర్తించారు. గాజువాకలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.